


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper





సంకలనం : తెలుగుదేశం పార్టీ | 21 అక్టోబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 244




ఎన్టీఆర్ సంజీవనిద్వారా

## 10వేల మందికి పైగా వైద్యసహాయం

- కరోనా సమయంలో ఇళ్లవద్దకే మందులు పంపించాం
- తాగునీటి సమస్య పరిష్కారానికి సొంతనిధులతో జలధార
- మహిళల స్వయం ఉపాధికి శిక్షణ... 300మందికి తోపుడుబళ్లు
- పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లు ఏర్పాటుచేశాం
- అధికారంలో లేకపోయినా 12 సంక్షేమ పథకాలతో సేవలు
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

5



సిగ్గుంటే విశాఖ భూకుంభకోణాలపై..

# సిబిఐ ఎంక్వైరీ చేయించు జగన్‌రెడ్డీ!

- పవన్ చేసిన వ్యాఖ్యలో ఏ తప్పూ లేదు!
- చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలన్నదెవరు?
- ప్రజాసమస్యలపై జనసేనతో కలసి పోరాడతాం
- మంగళగిరిలో ఓడినా ప్రజలమధ్యే ఉన్నా
- మీలా పరదాల చాటున దాక్కోలేదు!
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



4

# టిడిపి - బిసిలది విడదీయరాని బంధం



- వెనుకబడినవర్గాల సొంతిల్లు తెలుగుదేశం
- బిసి నాయకత్వాన్ని దెబ్బతీసేందుకు జగన్ కుట్ర
- బిసి కులాల సమస్యలపై అధ్యయానికి ప్రణాళిక
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- కేంద్ర కార్యాలయంలో సాధికార కమిటీ కన్వీనర్లతో యువనేత భేటీ

6

## మీరు మాట్లాడేవి సుభాషితాలు... పవన్ మాట్లాడేవి బూతులా జగన్ రెడ్డీ?

- షర్మిల రెండో పెళ్లిని కూడా తప్పుపడతారా?
- పవన్ పెళ్లిళ్ల వల్ల సమాజానికి నష్టం లేదు...
- మీ అడ్డగోలు దోపిడీతో 5కోట్లమందికి నరకం
- తల్లి,చెల్లిని పొరుగురాష్ట్రానికి తరిమిన మీరు..
- మహిళాలోకానికి న్యాయం చేయగలరా?
- హవ్వ... రౌడీయిజం గురించి మీరా మాట్లాడేది?
- లోపాయికారీ పొత్తులతో అధికారం చేపట్టిన మీరు...
- సింహం... సింగిల్ అని సోదికబుర్లు చెప్పొద్దు

7



# మహాపురుషుడి మైలురాళ్లు



## బుద్ధ పూర్ణిమ

హైదరాబాద్ నడిబొడ్డున
హుస్సేన్ సాగర్ మధ్యలో
అతి పెద్ద గౌతమ బుద్ధుని
విగ్రహాన్ని ప్రతిష్టించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## విద్యలో 3వ స్థానం

నీతి ఆయోగ్ నివేదిక
ప్రకారం నాణ్యమైన విద్యలో
దేశంలోనే 3వ స్థానంలో
నవ్యాంధ్రను నిలిపారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


బాల బాలికలను
దేశభక్తి పూరితులైన
మంచి నడవడి.
ఉన్నత విద్యా విశేషాలు కలిగిన
ఆదర్శ పౌరులుగా
తీర్చిదిద్దాలన్నది నా సంకల్పం.
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : నిరుద్యోగ యువతకు 5 లక్షల రుణం
119
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
హామీ అమలు చేయకుండా
నిరుద్యోగ, మైనారిటీ
యువతను వంచించాడు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

## సిగ్గుంటే విశాఖ భూకుంభకోణాలపై...

# సిబిఐ ఎంక్వయిరీ చేయించు జగన్ రెడ్డీ?

- పవన్ చేసిన వ్యాఖ్యలో ఏ తప్పూ లేదు!
- చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలన్నదెవరు?
- ప్రజాసమస్యలపై జనసేనతో కలసి పోరాడతాం
- మంగళగిరిలో ఓడినా ప్రజలమధ్యే ఉన్నా
- మీలా పరదాల చాటున దాక్కోలేదు!
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి – మంగళగిరి)

మేము అధికారంలో ఉన్నపుడు దసపల్లా భూములు కొట్టేశామని తప్పుడు ప్రచారం చేసిన జగన్ అండ్ కో గత మూడేళ్లుగా విశాఖపట్నంలో వందలాది ఎకరాలు కబ్జా చేశారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సిగ్గున్నా విశాఖ భూకుంభకోణాలపై సిబిఐ విచారణ జరిపించాలని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్‌చేశారు. తాడేపల్లి పట్టణంలో సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... విశాఖలో భూములు కొట్టేసిన వైసిపి నేతలు ఆ తప్పులు కప్పిపుచ్చుకునేందుకే మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. విశాఖలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, విజసాయిరెడ్డి కలిసి వందల ఎకరాల భూములు కొట్టేశారు. ఇద్దరికీ వాటాలు కుదరకపోవడంతో అన్ని అక్రమాలు భయపడుతున్నాయని అన్నారు. విలేకరుల సమావేశంలో లోకేష్ ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

### పవన్ వ్యాఖ్యల్లో తప్పులేదు!

అసభ్యంగా మాట్లాడితే చెప్పుతీసుకొని కొడాతానన్న పవన్ వ్యాఖ్యాల్లో తప్పేముంది? జగన్ కుటుంబ సభ్యులపై మేం ఏనాడు అసభ్యకరంగా మాట్లాడలేదు. మా తల్లిపై మంత్రులు అసభ్యంగా మాట్లాడితే జగన్ అడ్డుకోకపోగా ఎగతాళిగా నవ్వారు. ఇది సభ్యతా? ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పవన్ కళ్యాణ్ విశాఖపట్నం వెళితే ప్రభుత్వం, మంత్రులు అమానుషంగా వ్యవహరించారు. రాజ్యాంగాన్ని, ప్రతిపక్షాలకు ఉన్న హక్కులను కాపాడుకునేందుకే చంద్రబాబు పవన్? కల్యాణ్నియ కలిశారు.

### ప్రజాసమస్యలపై కలిసి పోరాడతాం

ప్రజా సమస్యపై అన్ని పార్టీలను కలుపుకొని పోరాడటం టీడీపీకి కొత్తేమీ కాదు. గతంలో ఎమ్మిగనూరులో ముస్లిం అమ్మాయిని అత్యాచారం చేసి హత్య చేస్తే కాంగ్రెస్ నేత తులసిరెడ్డి, సీపీఐ రామకృష్ణతో కలిసి పోరాడాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ప్రజాసమస్యలపైన పవన్తో కలిసి పోరాడుతాం. తాడేపల్లి ప్యాలెస్ పిల్లిని అధికారం నుంచి దించే వరకు పోరాడుతాం. కరోనా కన్నా ప్రమాదకరమైనది జగనోరా వైరస్. జగనోరా వైరస్ అధికారం నుంచి వైదొలగితేనే ప్రజలు ప్రశాంతంగా ఉంటారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పట్ నుంచి ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటు ఒక అటెంప్టివ్ మర్డర్ కేసుతో సహా 15 అక్రమ కేసులు నాపై బనాయించారు. కేసులు టీడీపీకి కొత్త కాదు.

### నాటి సిఎంపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిందెవరు?

అమరావతి రైతులపై వైసీపీ ఎంపీ భరత్ దాడి చేయడమే కాకుండా.. చెప్పు చూపించారు. గతంలో జగన్ చంద్రబాబుపై నడిరోడ్డుపై కాల్చి చంపాలని, చెప్పు, చీపుర్లతో కొట్టాలని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆరోజు మా నాయకుడు మీలా వ్యవహరించి ఉంటే.. జగన్ ఏపీలోనే అడుగుపెట్టేవాడు కాదు. రైతుల్ని అవమానించిన వారికి శాపమే తగులుతుంది. పిల్లి లాగా షాపులు మూసి జగన్ దాక్కొన్ని తాడేపల్లి నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.

### మంగళగిరిలో ఓడినా ప్రజలమధ్యే ఉన్నా!

మంగళగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీచేసి స్వల్పమెజార్టీతో ఓడిపోయా. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజలమధ్యే ఉంటూ చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగించాం.అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్వర్ణకారులను ఆదుకునేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేశాం. సంఘం ద్వారా బ్యాంక్ లింకేజీ, ఇన్సరెన్స్‌లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.మంగళగిరి నియోజకవర్గంలో యువతీయవకులు పెళ్లి చేసుకుంటే టీడీపీ తరపున పెళ్ళికానుక అందించాం. క్రిస్మస్? సమయంలో ఫాస్టర్లు, సంక్రాంతికి పురోహితులకు, రంజాన్? సమయం లో ఇమామ్? మౌజన్లటకు గౌరవంగా టీడీపీ బట్టలు పెట్టాం.

### నాడు అమరావతికి మద్దతు ఇవ్వలేదా?

గతంలో అసెంబ్లీ, ప్లీనరీ, పాదయాత్రలో అమరావతిని రాజధానిగా జగన్ ఒప్పుకొని, 30,000 ఎకరాలు ఉన్న ప్రాంతాంలో రాజధాని కట్టాలని చెప్పి.. ప్రస్తుతం మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ని ఒప్పించి రాజధాని ఇక్కడే ఏర్పాటు చేసేలా చేస్తానని ఆర్కే చెప్పి సిగ్గులేకుండా సీఎం ప్రయత్నాన్ని అడ్డు చెప్పే ప్రయత్నం కూడా చేయడం లేదు. రాజధాని ఒకే ప్రాంతాంలో ఉండాలి.. పరిపాలన వికేంద్రీకరణ జరగాలన్నది చంద్రబాబు ఆలోచనా విధానం. అందులో భాగంగానే కర్నూలు, కడపలో ఎయిర్?పోర్టుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నెల్లూరులో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి భూసేకరణ చేసి.. నిధులు కేటాయించాం. అభివృద్ధి వికేంద్రీకరణ, అభివృద్ధి చేయలేకే ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల కోసం భూములిచ్చిన అమరావతి రైతులను జగన్ అవమానిస్తున్నారు. జగన్ రెడ్డి ఇసుక కుంభకోణంలో రెండు కోట్లు, మద్యం కుంభకోణంలో రోజుకు మరో 2కోట్ల చొప్పున దోచుకుంటున్నారు. కుంభకోణాల్లో తక్కువ వచ్చిన వాటాలు రోజా జగన్‌రెడ్డి లెక్కిస్తూ టార్గెట్ రీచ్ అవ్వాలని వార్నింగ్ ఇస్తున్నారు. దున్నపోతు ప్రభుత్వా న్ని ప్రజలే చైతన్యవంతులై తరమికొట్టాలని లోకేష్ పిలుపునిచ్చారు.

# సైకిల్ జోరు..ఫ్యాన్ బేజారు

**మంగళగిరిలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు • నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ కుటుంబాలు**

మంగళగిరి (చైతన్యరథం), అక్టోబర్ 20: అధికార వైసీపీ నుంచి ప్రతిపక్ష టిడిపిలోకి వలసలు జోరందుకున్నాయి. సైకిల్ జోరుకు ఫ్యాన్ బేజారెత్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరేందుకు క్యూకడుతున్నారు. ముఖ్యంగా మంగళగిరి నియోజకవర్గంలో వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు ఎక్కువయ్యాయి. గెలిపించిన వైసీపీ ఎమ్మెల్యే నటన తప్పించి చేసిన అభివృద్ధి లేకపోవడం, అవినీతిలో మునిగిపోవడంతో భవిష్యత్తు ఆశాకిరణంలా కనిపిస్తోన్న నారా లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఓడిపోయినా నిత్యమూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలుస్తున్న నారా లోకేష్ సమక్షంలో వైసిపి కుటుంబాలు తెలుగుదేశం కండువాలు కప్పు కుని పార్టీలో చేరారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో దుగ్గిరాల మండలం ఈమని గ్రామం నుండి 50 కుటుంబాలు, కంఠంరాజు కొండూరు నుండి 30 కుటుంబాలు, తాడేపల్లి రూరల్ మండలం మెల్లంపూడి నుండి 50 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరాయి.



దుగ్గిరా, తుమ్మపూడి, చిలువూరు గ్రామాల నుండి పల ఎవురు వైసీపీ కార్యకర్తలకు పసుపు కండువా కప్పి నారా లోకేష్ టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కంచుకోటలో గెలవడం కాదు పార్టీ ఎప్పుడూ గెలవని చోట గెలిస్తే ఆ కిక్కే వేరు అంటూ మంగళగిరిని అత్యధిక మెజార్టీతో గెలిచి టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు. ఓడిపోయానని పారిపోలేదని, 12 రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. సొంత నిధులతో పెళ్లి కానుక, స్త్రీ శక్తి, అన్న క్యాంటీన్, జలధార, సంజీవని ఆరోగ్య కేంద్రం, గ్రావెల్ రోడ్లు, తోపుడు బండ్లు, ట్రై సైకిల్స్, పండుగ కానుకలు ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సంజీవనిద్వారా 10వేలమందికి పైగా వైద్యసహాయం

- కరోనా సమయంలో ఇళ్లవద్దకే మందులు పంపించాం
- తాగునీటి సమస్య పరిష్కారానికి సొంతనిధులతో జలధార
- మహిళల స్వయం ఉపాధికి శిక్షణ... 300మందికి తోపుడుబళ్లు
- పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లు ఏర్పాటుచేశాం
- అధికారంలో లేకపోయినా 12 సంక్షేమ పథకాలతో సేవలు
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మంగళగిరి)

తాడేపల్లి పట్టణంలో ఎన్టీఆర్ సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి యువనేత నారా లోకేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తాము ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో సొంత నిధులతో పలు అభివృద్ధి, సంక్షేమ, వైద్య సహాయ కార్యక్రమాలను అమలుచేసినట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. గత 40నెలలుగా నియోజకవర్గానికి తామేం చేశారో వివరించారు. కోవిడ్ సమయంలో నియోజకవర్గంలో చాలా మందికి అమెరికా నుంచి జూమ్ కాన్ఫరెన్స్‌లో డాక్టర్ల ద్వారా 1000 మందికి పైగా టీడీపీ చికిత్స అందించింది. కొవిద్ బాధితులకు టెలిమెడిసిన్, ఆక్సిజన్ అందించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకపక్షంగా అన్నక్యాంటీన్లు ఆపేశారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని మంగళగిరి, తాడేపల్లిలో టీడీపీ ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. ప్రభుత్వ చేతగానితనంలో రోడ్ల అభివృద్ధికి నోచుకోని పలు గ్రామాలు, వార్డుల్లో పార్టీ తరపున గ్రావెల్ రోడ్లు వేశాం. వికలాంగులకు పార్టీ తరపున ట్రై సైకిల్స్, స్కూటర్లు అందజేశాం. నియోజకవర్గంలో నిరుపేదలకు స్వయం ఉపాధి కల్పించేందుకు 300లకు పైగా తోపుడు బండ్లను ఉచితంగా అందించాం. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని జలధార పథకం ద్వారా ఉచిత మంచినీరు సరఫరా చేశాం. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా నిరుపేద మహిళలకు ఉచితంగ ట్రెనింగ్ ఇచ్చి టైలరింగ్ మిషన్లు, బ్యూటిషియన్ కిట్లు అందజేశాం. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ,యువకులకు ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాం. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా మంగళగిరి నియోజకవర్గంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎన్టీ ఆర్ సంజీవని కార్యక్రమం ద్వారా 10వేల మందికి పైగా పేద ప్రజలకు వైద్య సదుపాయాలు అందిస్తున్నాం. దుగ్గిరాలలో ఆరోగ్య రథం, మంగళగిరి, తాడేపల్లిలో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించాం. మందులు కొనలేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఎన్టీఆర్ సంజీవని పథకం ద్వారా ఉచితంగా మందులు అందించాం. డయాబెటిస్ పెషెంట్లకు పదిహేను రోజులకు ఒకసారి ఉచితంగా ఇంటి దగ్గరకే మందులు పంపిణీ చేశాం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ 12 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజల కోసం చేశాం. ప్రతిపక్షంలో ఉన్నా.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా నియోజకవర్గ ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతోనే సంక్షేమ పథకాలు అమలు చేశాం. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే చంద్రబాబు యుద్ధ ప్రాతిపదికన కొండవీటి వాగును నిర్మించారు. కనీసం కొండవీటి వాగు మెయింటెనెన్స్ చేసే పరిస్థితిలో కూడా ప్రస్తుత ప్రభుత్వం లేదని లోకేష్ పేర్కొన్నారు.

## కనీసం మంచినీళ్లయినా ఇచ్చారా ఆర్కే?

మంగళగిరిలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే కనీసం తాగునీరు కూడా సరఫరా చేయలేదు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అటవీ భూములు ఉన్నవారికి ఇస్తామన్న ఇళ్ల పట్టాల పంపిణీ హామీ ఏమైంది? ఎన్నికల ముందు లోకేశ్ గెలిస్తే పేద వాళ్ల ఇళ్లు కొట్టేస్తారని అబద్ధలు ప్రచారం చేసి.. మీరు ఎందుకు పేదల ఇళ్లను తొలగించారు? మంగళగిరిలో లోకేశ్కిత భయపడి జగన్‌రెడ్డి మొదటి రెండు బడ్జెట్లలో రూ.2500 కోట్లు నియోజకవర్గానికి కేటాయించారు. మీ చేతగాని తనంతో ఆ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించలేదు. తాను శానసభ్యుడిగా గెలిచి ఉంటే ఇప్పటికే రూ.3000కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవాళ్లం. సీఎం హెలిప్యాడ్కు వెళ్లే బ్రిడ్జిని కూడా కట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. టీడీపీ హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లను రంగులు మార్చి ఇచ్చారు. నియోజకవర్గంలో ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న పదివేల మంది పేదలకు ఎందుకు ఇప్పటికీ ఇళ్లు కట్టించలేదు? ఈ ప్రభుత్వంలో తాడేపల్లి గంజాయికి అడ్డగా మారింది. కృష్ణా నది ఒడ్డున ఒక మహిళపై అత్యాచారం జరిగితే.. ఇప్పటికీ ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్కే న్యాయం చేయలేదు. నియోజకవర్గంలో తోపుడుబండ్లపై గంజాయి మూకలు దాడులు చేస్తున్నా ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదు? రైల్వే పట్టాల పక్కన ఉన్న భూములకు ఎందుకు నోటీసులు ఇస్తున్నారు.ఎన్నికల్లో గెలిచేందుకు ఆర్కే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సవాల్ చేస్తున్నా. నియోజకవర్గంలో 300 మందికి సంబంధించిన 178 ఎకరాల భూమిని యు1 నుంచి మినహాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి మాటతప్పారు. మీరు రియల్ ఎస్టేట్ చేసేందుకే యు1 ను తొలగించడం లేదు. మీరు రియల్ ఎస్టేట్ చేసేందుకు పన్ను గజాల వారీగా కడితే యు1 నుంచి తొలగిస్తామని మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యే ఆర్కే తప్పించుకుంటున్నారు. దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్యే ఆర్కే ప్రజలకు సమాధానం చెప్పాలి.

## దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయండి

ఇప్పటివరకు నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో మంగళగిరి నియోజకవర్గానికి కేటాయించిన నిధులు, 2019-22 వరకు మీరు ఎన్ని నిధులు విడుదల చేసి అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఛాలెంజ్ చేస్తున్నా. తాగునీటి సమస్య పరిష్కారానికి టెండర్లు పిలిస్తే అడ్డుపడిన ఎమ్మెల్యే ఆర్కే నీతులు చెప్పడం దారుణం. వాటర్ పైప్లైన్లకు మీటర్లు బిగించేందుకే నియోజకర్గంలో రోడ్లు తవ్వారు. మంగళగిరి డంప్ యార్డు మారుస్తా అని హామీ ఇచ్చి ఎందుకు మార్చలేదు. ఎమ్మెల్యే వస్తే మంగళగిరి, తాడేపల్లిలో రోడ్లపై చెత్త, పందులు తిరగడాన్ని చూపిస్తాం

## దోపిడీలోనూ ఆయనే నెం.1

సొంత కుటుంబ సభ్యులకే ఇసుక దోచుకునేందుకు టెండర్లు ఇచ్చారు. ప్రతిపక్ష నేత ఇంటిపక్కనే నాలుగంతస్తులు, ఎన్ఆటర్ఐల ఆసుపత్రి పక్కన ఐదు అంతస్తుల మేర అక్రమ ఇసుకను డంప్ చేశారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఒక లారీ ఇసుక కూడా దొరకని పరిస్థితి నెలకొంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ అక్రమాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా విచారించి అక్రమ సొమ్ము వసూలు చేస్తాం. అన్ని మండలాల్లో సమస్యలను బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా టీడీపీ నేతలు తెలుసుకుంటున్నారు. సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు పెద్దమనసుతో వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాం.

# టిడిపి - బిసిలది విడదీయరాని బంధం!

- వెనుకబడినవర్గాల సొంతిల్లు తెలుగుదేశం
- బిసి నాయకత్వాన్ని దెబ్బతీసేందుకు జగన్ కుట్ర
- బిసి కులాల సమస్యలపై అధ్యయానికి ప్రణాళిక
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- కేంద్ర కార్యాలయంలో సాధికార కమిటీ కన్వీనర్లతో భేటీ





(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

టిడిపి-బిసిలది విడదీయరాని బంధమని, బలహీనవర్గాల పునాదులపైనే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని తెలుగుదేశంపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన బీసీ సాధికారకమిటీ కన్వీనర్లతోపార్టీ కేంద్ర కార్యాలయంలో లోకేష్ గురువారం సమావేశమయ్యారు. బీసీల్లో ఉన్న అన్ని కులాలకు ప్రాతినిధ్యం, కులాల వారీగా సమస్యల అధ్యయనంపై ప్రణాళిక, జగన్ పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయం, ఉద్యమ కార్యాచరణ, సాధికార కమిటీల ఏర్పాటు, బలోపేతంపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమానికి అతిధులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బీసీ సెల్అధ్యక్షుడు కొల్లు రవీంద్ర,శాసనమండలి సభ్యుడు దువ్వారపు రామారావు, హెచ్ఆర్డి విభాగం ఛైర్మన్ రామాంజనేయులు, పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్, 54బిసి సాధికార కమిటీ కన్వీనర్లు హాజరయ్యారు.ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడిన అంబేద్కర్, మహాత్మా పూలేస్ఫూర్తితో ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించారని అన్నారు. బిసిల సమస్యలపై అధ్యయనానికి ప్రత్యేకకమిటీ ఏర్పాటుచేస్తామని తెలిపారు. సమావేశంలో లోకేష్ ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## బిసిల సొంతిల్లు తెలుగుదేశం!

బీసీల సొంత ఇల్లు లాంటిది తెలుగుదేశం పార్టీ. 40 ఏళ్ల టిడిపి చరిత్రలో బీసీలకు అత్యున్నత స్థానం కల్పించింది. రాజకీయ, ఆర్థిక, విద్య, రంగాలలో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అమలుతో లక్షలాదిమంది బీసీ యువతని రాజకీయ నాయకులుగా పదవులు కట్టబెట్టిన ఘనత తెలుగుదేశానిదే.34% రిజర్వేషన్లు 26ఏళ్లపాటు అమల్లో ఉండానికి కారణం టిడిపి. బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గడానికి కారణం జగన్‌రెడ్డి. బీసీ ద్రోహి జగన్‌రెడ్డి వలన 16,800 మంది బీసీలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోయారు.ఎన్టీఆర్ బాటలో చంద్రబాబు తెలుగుదేశం జెండాని బీసీలకు అండగా నిలిపారు. చంద్రబాబు బీసీ కమిషన్ ఏర్పాటు చేసారు. బీసీలకు సబ్ ప్లాన్ తీసుకొచ్చింది తెలుగుదేశమే. ఒక్కఛాన్స్ పేరుతో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారు. బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసినట్టే వెనుక బడిన తరగతులకు వెన్నుపోటు పొడిచారు. బీసీలంటే బ్యాక్ బోన్ క్లాస్ అంటూ బిల్డప్ ఇచ్చిన జగన్‌రెడ్డి బీసీల బ్యాక్‌బోన్ విరిచేసాడు. నిధులు ఉన్న వెయ్యి ముఖ్య పదవులు తన బంధువులకు, తన సామాజిక వర్గానికి ఇచ్చుకొని నిధులు లేని 56 కార్పొరేషన్లు బీసీలకు ఇచ్చాడు జగన్‌రెడ్డి.

## బిసిల నాయకత్వాన్ని దెబ్బతీసే కుట్ర

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బీసీ నాయకత్వాన్ని దెబ్బతియ్యడానికి జగన్ రెడ్డి అనేక కుట్రలు చేసాడు. జగన్‌రెడ్డి అరాచక, అవినీతి పాలనను ప్రశ్నిస్తున్నారని టిడిపి బీసీ నేతలైన కింజరాపు అచ్చెన్నాయుడు, అయ్యన్న పాత్రుడు, యనమల రామకృష్ణుడు,బీదా రవిచంద్రయాదవ్, కొల్లు రవీంద్రలపై తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా జైలులోపెట్టించిన శాడిస్ట్ ముఖ్యమంత్రి జగన్. 26 మంది బీసీ సామాజిక వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల్ని అత్యంత దారుణంగా హత్య చేయించిన జగన్‌ఫ్యాక్షన్ రెడ్డి..బీసీలకి రక్షణ కల్పిస్తాడా? ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదంగా మారిన రాక్షసుడుతో మనం పోరాడుతున్నప్పుడు మనలో ఐకమత్యం అవసరం.

## పదవులన్నీ సిఎం సొంత సామాజికవర్గానికే!

టిడిపి హయాంలో 16 యూనివర్శిటీలకు గాను 9 చోట్ల బిసిలకు అవకాశమిచ్చాం. ఇప్పుడు అంతా సిఎం సొంత సామాజికవర్గానికి చెందినవారే. ఈ ప్రభుత్వం వర్సిటీ వీసీల్లో 83%, ప్రభుత్వ సలహాదారుల్లో 71%, ప్రభుత్వ న్యాయవాదులు 30 మంది ఉంటే 16(53%) సొంత సామాజికవర్గమే. సలహాదారులుగా బీసీలు పనికి రారా? ఉత్తరాంధ్రలోనూ మీ పెత్తనమేనా? ఆర్థికమంత్రి ఒక రెడ్డికి...టిటిడి ఛైర్మన్ బాబాయ్ సుబ్బారెడ్డికి...10కి పైగా పదవులు తన దోపిడీల గురువు విజయసాయిరెడ్డికి కట్టబెట్టి.. యాదవులకు సామాజిక అన్యాయంచేశాడు జగన్‌రెడ్డి. తెలుగు దేశం ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకమ్మైన రాష్ట్ర ఆర్థిక మంత్రి పదవితో పాటు, టిటిడి ఛైర్మన్ పదవులను యాదవులకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. వాల్మీకి/ బోయలను ఎస్టీల్లో చేర్చేందుకు టిడిపి సర్కారు కేంద్రానికి తీర్మానం పంపింది.అధికారంలోకివస్తే వాల్మీకుల్నిఎస్టీల్లో చేర్చేందుకు తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి ఆ ఊసే ఎత్తడంలేదు. మూడున్నర ఏళ్ల తరువాత కమిషన్ కొత్త డ్రామా మొదలు పెట్టారు. మనం చేసిన మేలు చెప్పండి.. జగన్‌రెడ్డి బీసీలకు చేసిన కీడు మనవాళ్లకి వివరించండి. మళ్లీ మనం వస్తున్నాం..బీసీల ప్రభుత్వం వస్తోంది.. సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని భరోసా ఇవ్వండి.

## అన్యాయాన్ని ఎదుర్కోవడానికే సాధికార కమిటీలు

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు, అన్యాయాన్ని ఎదుర్కోవడమే లక్ష్యంగా బీసీ సాధికార కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. బీసీల్లో అన్ని కులాలకూ అవకాశాలు కల్పించేందుకు సాధికారిక కమిటీలు ఏర్పాటుచేశాం. కమిటీలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చెయ్యాలి. మీ కులాలకి జరుగుతున్న అన్యాయం, దాడులపై మీరంతా ఒక్కటై పోరాడితే.. మీ ముందుండి తెలుగుదేశం నడిపిస్తుంది. రాబోయేది వెనబడినతరగతుల వారిని అన్నిరంగాల్లో ముందుకు తీసుకొచ్చిన తెలుగుదేశం ప్రభుత్వమే. మీ కులాల వారీగా ఎదురవుతున్న సమస్యలపై నివేదికలు సిద్ధం చేయండి. ఇతర బీసీ సోదరులతో సామరస్యంగా మెలుగుతూ మీ కమ్యూనిటీకి తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా మేలు చేసే ప్రణాళికలు రెడీ చేయండి.

## టిడిపి హయాంలోనే బిసిలకు అధిక నిధులు

రాష్ట్ర జనాభాలో 52శాతం అంటే సుమారు 2 .70కోట్ల మందికి పైగా బీసీలే. జగన్ పాలనలో అడుగడుగునా బీసీలు అన్యాయానికి గురవుతున్నారు. టిడిపి హయాంలో బిసి సబ్ ప్లాన్‌కు రూ.28804 కోట్ల ఖర్చు చేశాం. ఒక్క 2018-19లోనే బీసీ సంక్షేమానికి రూ.11వేల కోట్లు ఖర్చు చేశాం. జగన్‌రెడ్డి 2019-20లో రూ.15,061 కోట్లు కేటాయించి.. అందులో రూ.10,478 కోట్లను అమ్మఒడి, ఆసరా, చేయూత, వాహన మిత్ర అంటూ దారి మళ్లించాడు. 5.5 లక్షల మంది నాయీ బ్రాహ్మణులుంటే 38వేల మందికి, 15 లక్షల మంది రజకుల్లో 82వేల మందికి, 13 లక్షల మంది టైలర్లలో లక్ష మందికి మాత్రమే చేదోడు పథకాన్ని ఇవ్వడం మోసం కాదా?

## జగన్ పాలనలో అడుగడుగునా అన్యాయమే

ఆదరణ పథకంతో కుల వృత్తులపై ఆధార పడిన వారికి అండగా నిలిచాం. ఆదరణ పథకం ద్వారా 124 కుల వృత్తులకు చెందిన వారికి రూ.964 కోట్ల విలువైన 341రకాల పనిముట్లను 90%సబ్సిడీతో టీడీపీ ప్రభుత్వం అందించింది. ఆదరణ పథకాన్ని నిలిపివేశారు. లబ్దిదారుల వాటా రూ.47 కోట్లు దారి మళ్లించారు. టిడిపి హయాంలో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా రిజిస్టర్ అయిన 1.23లక్షల మందిలో ఒక్కొక్కరికి రూ.2లక్షల రుణం అందించాం. నాయీ బ్రాహ్మణులు, రజకులకు ఇచ్చే రూ.10 లక్షల గ్రూప్ రుణాలను రద్దు చేశారు. మత్స్యకారుల వలలు, పడవలకు టిడిపి ఇచ్చిన 90 శాతం సబ్సిడీ రద్దు చేశారు. మత్యకారసహకార సంఘాలను నిర్వీర్యంచేసేలా జీవో నెం:217తెచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల మంది ఉంటే కేవలం లక్ష మందికే మత్స్యకార భరోసా. 3.50 లక్షల మంది చేనేతలు ఉంటే.. నేతన్న నేస్తం పేరుతో 81వేలమందికే సాయం.గత ప్రభుత్వ హయంలో అందే రూ.50వేల సాయాన్ని ఎగ్గొట్టారు. సబ్సిడీలు ఎత్తేసారు. బీసీ భవన్ నిర్మాణాన్ని ఆపే సారు. టిడిపి హయాంలో విదేశీవిద్య ద్వారా బీసీ యువతకు రూ. 10లక్షల ఆర్థికసాయం చేశాం. టిడిపి ప్రభుత్వం బీసీ వధువులకు పెళ్లికానుకగా రూ.35వేలు అందించింది. టిడిపి హయాంలో స్వయం ఉపాధి యూనిట్లు, ఆదరణ పనిముట్లకు రూ.4 వేల కోట్లు ఖర్చుచేశామని లోకేష్ తెలిపారు.

## మీరు మాట్లాడేవి సుభాషితాలు...

# పవన్ మాట్లాడేవి బూతులా జగన్‌రెడ్డీ?

- షర్మిల రెండో పెళ్లిని కూడా తప్పుబడతారా?
- పవన్ పెళ్లిళ్ల వల్ల సమాజానికి నష్టం లేదు...
- మీ అడ్డగోలు దోపిడీతో 5కోట్లమందికి నరకం
- హవ్వ... రౌడీయిజం గురించి మీరా మాట్లాడేది?
- తల్లి,చెల్లిని పొరుగురాష్ట్రానికి తరిమిన మీరు.. మహిళాలోకానికి న్యాయం చేయగలరా?
- లోపాయికారీ పొత్తులతో అధికారం చేపట్టిన మీరు... సింహం... సింగిల్ అని సోదికబుర్లు చెప్పొద్దు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవనిగడ్డ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నుద్దేశించి చేసిన వ్యాఖ్యలు గురివింద సామెతను గుర్తుకు తెస్తున్నాయి. రాష్ట్రంలో రోజుకొకటిగా బయల్పడుతున్న భూకుంభకోణాలు, ప్రజాసమస్యలను గాలికొదిలి పవన్ కళ్యాణ్ పై జగన్ వ్యక్తిగత విమర్శలకు దిగిన తీరు ఆయన దిగజారుడు మనస్థత్వానికి అద్దంపడుతున్నాయి. పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించిన జగన్ మాట్లాడుతూ...మీరు కూడా మూడు పెళ్లిళ్లు చేసుకోండని ఆయన అంటున్నారు, అందరూ మూడు పెళ్ళిళ్లు చేసుకుంటే రాష్ట్రంలో మహిళల పరిస్థితి ఏమిటి? చెప్పుచూపించి అసభ్యంగా మాట్లాడుతున్నారు. వీధి రౌడీలు కూడా ఆయన లా మాట్లాడరని సిఎం నంగనాచి మాటలు మాట్లాడుతున్నారు. ఎవరి జీవితంలోనైనా పెళ్లి అనేది వారి వ్యక్తిగతమైన విషయం. ఆ మాటకొస్తే మీ కుటుంబంలో ఒకటికి మించి పెళ్లిళ్లు చేసుకున్నవారు లేరా? మీతోపాటే ఒకే వేదికపై మొదటి పెళ్ళి చేసుకున్న మీ చెల్లి షర్మిలకు మీతోపాటే మీ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడితో తొలుత వివాహం జరిగింది. కొద్దిరోజులకే మొదటి భర్తతో పొసగక పరస్పర అంగీకారంతో తొలి భర్తను వదిలేసి... తర్వాత అనిల్ కుమార్ ను పెళ్లి చేసుకోలేదా? పవన్ పెళ్లిళ్లను తప్పుబడుతున్న మీరు షర్మిలను కూడా తప్పుబడతారా?

### మీ గజదొంగల వల్లే సమాజానికి నష్టం!

పవన్ కళ్యాణ్ మొదటి, రెండవ భార్యలతో పొసగక వారికి కోట్లల్లో నగదు, ఆస్తులను భరణంగా చెల్లించి చట్టానికి లోబడి 3వ వివాహం చేసుకున్నాడు. ఇది పూర్తిగా చట్టపరిధిలోనే జరిగింది. ఒకటికి మించి పెళ్లి చేసుకోరాదని చట్టం ఉంటే మీరు సంబంధిత చట్టపరిధిలో పవన్ కళ్యాణ్ ను శిక్షించవచ్చు. ఇకపోతే ఇస్లాం లా ప్రకారం ఇప్పటికీ ముస్లింలు ఎన్ని పెళ్లిళ్లయినా చేసుకునే సౌలభ్యం ఉంది. ఈవిధంగా పెళ్లి చేసుకున్న ముస్లిం సోదరులు లక్షలాదిమంది ఉన్నారు. వారిని కూడా జగన్ తప్పుబడతారా? పెళ్ళిళ్లు అనేవి పూర్తిగా వ్యక్తిగతమైన విషయాలు. ఇరువురు పరస్పర అంగీకారంతో ఇష్టపూర్వకంగా చేసుకునే పెళ్లిళ్లవల్ల సమాజానికి వచ్చే నష్టం లేదు. కానీ జగన్ అండ్ కో చట్టాన్ని అతిక్రమించి చేస్తున్న లక్షలకోట్ల దోపిడీవల్ల 5కోట్ల ఆంధ్రప్రజలు ఎప్పుడు ఎవడొచ్చి తమ ఆస్తులు ఆక్రమిస్తారోనని భయంభయంగా బతుకుబండి లాగిస్తున్నారు. సమాజానికి జగన్ అండ్ కో లాంటి గజదొంగలవల్ల తీరని నష్టం తప్ప పవన్ కళ్యాణ్ పెళ్లిళ్ల వల్ల ఎటువంటి నష్టం లేదు.

### చెల్లికి న్యాయం చేయలేని మీరు మహిళోద్ధారకులా?

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న మీరు సొంత బాబాయ్ హత్య విషయంలో నిందితులకు కొమ్ముకాస్తూ కేసును నీరుగార్చేలా వ్యవహరిస్తున్న తీరుతో స్వయానా మీ చెల్లి సునీత ఇతర రాష్ట్రానికి కేసు బదిలీచేయాలని సుప్రీం కోర్టును వేడుకుంటే కోర్టు కూడా ఆమె అభ్యర్థనను అంగీకరించింది. మీ వల్ల న్యాయం జరుగుతుందని నమ్మకం లేకపోవడం వల్లే కదా ఆమె కాలికి బలపం కట్టుకొని న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఇక మీ రక్తంపంచుకొని పుట్టిన ముద్దుల చెల్లి షర్మిలకు న్యాయబద్ధంగా రావాల్సిన ఆస్తి ఇవ్వకుండా బెదిరించడం వల్ల ఆమె రాష్ట్రం వదిలి పొరుగురాష్ట్రంలో తలదాచుకుంటున్నది నిజం కాదా? ఆమెతో న్యాయంగా ఇవ్వాల్సిన ఆస్తి ఇచ్చానని మీరు గుండెపై చేయివేసుకొని చెప్పగలరా? సొంతచెల్లెళ్లకు న్యాయం చేయలేని మీరు రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తారు జగన్ రెడ్డీ? చెల్లికి అన్యాయం చేయడం తప్పు, ఆమెకు ఇవ్వాల్సింది ఇవ్వమన్నందుకు కదా మీరు మీ తల్లి విజయమ్మను కూడా హైదరాబాద్ తరిమేసింది? ఇది చట్టబద్ధం, న్యాయబద్ధమైనది మీరు భావిస్తున్నారా? సొంత తల్లి, చెల్లిని అత్యంత అమానవీయంగా ఇంటినుంచేగాక రాష్ట్రం నుంచి కూడా తరిమేసిన మీరు రాష్ట్రంలోని మహిళలకు న్యాయం చేస్తారన్న నమ్మకం ఎవరికైనా ఉందా?

### రౌడీయిజం గురించి మీరా మాట్లాడేది?

ఇక రౌడీయిజం గురించి, భాష గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. కర్నూలులో ముక్కుపచ్చలారని చిన్నారుల సాక్షిగా ప్రతిపక్షాలు, మీడియాను నా వెంట్రుక కూడా పీకలేరని సాక్షాత్తు ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు సుభాషితాలా? మీతో పాటు ప్రతిరోజూ కొడాలి నాని వంటి వెదవలను ప్రతిపక్షాలపై ఉసిగొల్పుతూ బూతులు తిట్టిస్తున్న మీరు పవన్ కళ్యాణ్ భాష గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ఇదివరకెన్నడూ లేనివిధంగా బూతులపై రాజకీయ ప్రత్యర్థులపై ఎదురుదాడికి దిగే విషసంస్కృతికి బీజం వేసిందే మీరు కదా జగన్ రెడ్డీ? మీ ఇలాకాలోని మంత్రులు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి అసెంబ్లీలో ప్రతిపక్షనేత కుటుంబంపై విషంగక్కుతూ విమర్శలు చేస్తుంటే మీరు నవ్వుతూ పైశాచికానందం పొందిన తీరు యావత్ రాష్ట్ర ప్రజానీకం లైవ్ లో చూశారు. ఇప్పుడు మీరు గౌతమబుద్ధిడి మాదిరిగా మాట్లాడుతుంటే నమ్మడానికి రాష్ట్రప్రజానీకం సిద్ధంగా లేరు.

### పొత్తుపెట్టుకున్న మీ తండ్రినీ తప్పుబడతారా?

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అరాచకాలనుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే టిడిపి-జనసేనలు కలిసివచ్చే పార్టీలతో కలిసి పోరాడాలని నిర్ణయించారు. దీనికి ఇరుపార్టీలకు అక్రమసంబంధాలను అంటగడుగుతూ జగన్‌రెడ్డి సైకో బ్యాచ్ అవాకులు, చెవాకులు పేలుతోంది. 2019లో తెలుగుదేశం పార్టీని ఓడించేందుకు మీరు టీఆర్ఎస్, ఇతర రాజకీయపక్షాలతో పెట్టుకున్న అక్రమ సంబంధం గురించి యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుసు. సింహం...సింగిల్ అంటూ సోదికబుర్లు చెబితే నమ్మడానికి రాష్ట్రప్రజలు ఇకపై సిద్ధంగా లేరు. ప్రజాస్వామ్యంలో పొత్తులన్నవి రాజకీయ ప్రక్రియకు లోబడి ఉంటాయి.

ఇందులో ఎటువంటి తప్పూ లేదు. 2004 ఎన్నికల సమయంలో మీ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒంటరిగా ఎన్నికలకు వెళ్లారా? అప్పట్లో మీ తండ్రి నేతృత్వంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పాటు ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడాన్ని మీరు తప్పుబడతారా? పై ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాకే జగన్ నేతృత్వంలో సైకో బ్యాచ్ కి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే నైతిక అర్హత ఉంటుంది. వేలకోట్ల భూకుంభకోణాలను పక్కదారి పట్టించేందుకు ప్రతీసారి మీరు నడిపే డైవర్షన్ పాలిటిక్స్ రాష్ట్రప్రజలందరికీ తెలుసు. ఇప్పటివరకు ప్రధాన ప్రతిపక్షంపై ఎదురుదాడి చేసిన మీరు ఈసారి జనసేన నేత పవన్ కళ్యాణ్ వైపు మళ్లించారు. చైతన్యవంతులైన రాష్ట్రప్రజానీకం మీ కుట్రలు, కుతంత్రాలను ఇప్పటికే గమనించింది. మరోమారు వంచనగురికావడానికి రాష్ట్రప్రజానీకం సిద్ధంగా లేరని జగన్ అండ్ కో గుర్తిస్తే మంచింది.

# టిడిపి హయాంలోనే బిసిలకు అత్యధిక మేలు

**బిసిలంటే జగన్‌రెడ్డికి కోపం: అచ్చెన్నాయుడు • మాటతప్పి దొంగదెబ్బతీసిన జగన్: కొల్లు రవీంద్ర**



అమరావతి (చైతన్యరథం) అక్టోబర్ 20: టిడిపి హయాంలోనే బిసిలకు అత్యధికంగా లబ్ధి చేకూరిందని, టిడిపి బీసీలకు చేసినంత మేలు ఏ ఇతర పార్టీ చెయ్యలేదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గురువారం టిడిపి కేంద్రకార్యాలయంలో బిసి సాధికార కమిటీ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో ఆదరణ పథకంలో కొన్న పనిముట్లు కూడా జగన్‌రెడ్డి పంచలేదు. జగన్‌కి బీసీలు అంటే ఎంత కోపమో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసిన ఘనత టిడిపిది. బీసీలు అంటే టిడిపి...టిడిపి అంటే బీసీలు... విడదీయడం ఎవరివలనా సాధ్యం కాదని అన్నారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... బీసీలను జగన్ ప్రభుత్వం మోసం చేసింది. ఎన్నికల ముందు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి ఇప్పుడు దొంగ దెబ్బతీసిందని ఆరోపించారు. అన్ని రంగాల్లో బీసీలను అణిచివేస్తున్నారు. నిధులు లేని కార్పొరేషన్లు పెట్టి నిర్వీర్యం చేసారని దుయ్యబట్టారు.

## టిడిపి ఎన్ఆర్ఐ సెల్ ఆధ్వర్యంలో
# ఎంబిఏ అభ్యర్థులకు ఓరియంటేషన్ క్లాసులు

**ఈనెల 22నుంచి నిపుణులచే శిక్షణాతరగతులు • ఎంపికైన వారికి ఎంఎన్ సిలో ఉద్యోగావకాశం**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 20: 2021-22 బ్యాచ్ ఎంబిఏ అభ్యర్థులకు గన్నవరంలోని మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎన్ఆర్ఐ తెలుగుదేశం విభాగం కృషిచేస్తోంది. గన్నవరం నెలకొని ఉన్న స్టేట్ స్ట్రీట్ అనే బహుళజాతి సంస్థ మేనేజ్ మెంట్ ట్రైనీ ఉద్యోగాల కోసం అభ్యర్థుల ఎంపికకు ఆ సంస్థ ఈనెల 26వతేదీన క్యాపిటల్ మార్కెట్ పై గన్నవరంలో రాతపరీక్ష నిర్వహిస్తోంది. ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి 3.5లక్షల నుంచి 4లక్షల రూపాయలవరకు ప్యాకేజితో ఉద్యోగం కల్పిస్తారు. ఇందుకు సంబంధించి ఆసక్తిగల ఎంబిఏ (ఫైనాన్స్) అభ్యర్థులకు ఈనెల 22వతేదీ నుంచి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ టిడిపి విభాగం ఓరియంటేషన్ కోర్సును నిర్వహిస్తోంది. అర్హత గల అభ్యర్థులు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ ఎన్ఆర్ఐ విభాగంలో బయోడేటా సమర్పించాల్సి ఉంటుంది. క్యాపిటల్ మార్కెట్లు, వాటి పనితీరును అర్థం చేసుకోవడానికి వీలుగా ఓరియంటేషన్ కోర్సులో శిక్షణ ఇస్తారు. శిక్షణాతరగతులకు హాజరయ్యే అభ్యర్థులకు కార్యాలయంలోనే వర్కింగ్ లంచ్ ఏర్పాటుచేస్తారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చే అభ్యర్థులు వసతి సౌకర్యాన్ని వారే ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుంది. 5రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా తరగతుల్లో రోజుకు కనీసం 10 గంటలపాటు శిక్షణ ఇచ్చి ఈనెల 26న గన్నవరంలో నిర్వహించే రాత పరీక్షకు ప్రిపేర్ చేస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల టిడిపి కేంద్ర కార్యాలయంలోని ఎన్ఆర్ఐ విభాగంలో బయోడేటా సమర్పించి ఈనెల 22నుంచి కేంద్ర కార్యాలయంలో నిర్వహించే ఓరియంటేషన్ క్లాసులకు హాజరుకావాల్సిందిగా టిడిపి ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## ప్రజా సమస్యలపై ఈగో వద్దు...
# ఇష్యూను పరిష్కరించండి

**నర్సీపట్నంలో విద్యార్థుల పోరాటంపై చంద్రబాబు ట్వీట్**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 20: ఈ ముఖ్యమంత్రికి ఎలాచెబితే అర్థం అవుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. చివరికి చిన్న పిల్లలు సైతం వంతెన అప్రోచ్ రోడ్డు కోసం నిరసనల బాట పట్టే స్థితికి తీసుకువచ్చారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. నర్సీపట్నంలో రోడ్డుకోసం నిరసనబాట పట్టిన చిన్నారుల అంశంపై చంద్ర బాబు ట్విట్టర్ లో స్పందిస్తూ... నర్సీపట్నంలో వరాహ నదిపై మా ప్రభుత్వ హయాంలోనే వంతెన నిర్మించాం...వైసీపీ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ లో ఉన్న ఆ కాసింత అప్రోచ్ రోడ్డు పనులు కూడా పూర్తిచేయలేదు. దీంతో మోడల్ స్కూల్ కు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీళ్లలో దిగి తమ కష్టం తీర్చాలని వేడుకుంటున్నారు. ఈ ముఖ్యమంత్రి తన పాలనలో కొత్తగా ఏమీ కట్టలేరని ప్రతి ఒక్కరికి తెలుసు...కనీసం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నిర్మాణాలను పూర్తి చేసినా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రజా సమస్యలపై ఈగో వద్దు... ఇష్యూను పరిష్కరించాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.



అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి నియోజకవర్గ టిడిపి వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య నివాసానికి వెళ్లి పరామర్శించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. అబద్దయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేష్.

# మంగళగిరి ఆత్మబంధువు లోకేష్





















# సిఎం పదవికోసం బాబాయిని హత్య చేయించిన నీచుడు జగన్

- **అవినాష్ రెడ్డిని పదవినుంచి ఇంకా ఎందుకు తప్పించడం లేదు?**
- **టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు సూటిప్రశ్న**



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 20: అధ్యక్ష్యా..ఒక కన్ను ఇంకో కన్నును ఎందుకు పొడుచుకుంటుంది..మా చిన్నాన్నను మేమెందుకు చంపుకుంటామని అసెంబ్లీ సాక్షిగా నంగనాచిమాటలు మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి అసలురంగు ఏమిటో సునీత సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ను బట్టి తేటతెల్లమైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం ఇన్ చార్జి మద్దిపాటి వెంకటరాజు ధ్వజమెత్తారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ సునీత పిటిషన్ విచారణ సందర్భంగా దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగడంలేదని, అందుకే మరో రాష్ట్రానికి బదిలీ చేస్తున్నామని సుప్రీంకోర్టు పేర్కొంది. రాష్ట్రానికి సీఎంగా వ్యవహరిస్తున్నందున సిగ్గుంటే తక్షణమే పదవికి రాజీనామా చేయాలి. హత్య చేసిందెవరో.. వారి వెనక ఎవరున్నారో ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు తెలిసిపోయింది. సీబీఐ విచారణ కావాలని హైకోర్టులో పిటిషన్ వేసి, అవసరం లేదని ఎందుకు వెనక్కి తీసుకున్నారో సమాధానం చెప్పాలి. సాక్షులను కూడా అంతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కనీసం సునీతారెడ్డి పోరాటాన్ని చూసైనా జగన్ నోరువిప్పాలి. సొంత చెల్లెలు న్యాయస్థానంలో పోరాడుతుంటే రాష్ట్రంలోని మహిళలకు ఈ ముఖ్యమంత్రి ఏం న్యాయం చేస్తాడు? సీఎం పదవి కోసం, ఎన్నికల్లో సానుభూతి పొందడం కోసం వివేకా హత్యను వాడుకున్నారు. అధికారంలోకి వచ్చాక నువ్వెవరో తెలియదన్నట్లు సునీతారెడ్డి పట్ల జగన్ వ్యవహరిస్తున్నారు. సునీతారెడ్డిని కూడా అంతమొందించాలని వివేకా హంతకులు ప్రయత్నించారు. తమ ప్రాణాలకు హాని ఉందని సునీతారెడ్డి మొరపెట్టుకున్నా కనీసం రక్షణ కల్పించడం లేదు. వివేకా హత్యలో జగన్ సోదరుడు అవినాష్ రెడ్డి ఉన్నారని సీబీఐ ఛార్జ్ షీట్ లో పేర్కొనడంతో పాటు, 164(1) ప్రకారం వాంగ్మూలాలు ఇచ్చిన వారు అవినాష్ రెడ్డి పాత్రను స్పష్టంచేశారు. అవినాష్ రెడ్డిని ఇంకా పదవిలో కొనసాగించడం దేనికి సంకేతం? కడప ప్రజలే జగన్ ను ఛీ కొడుతున్నారు. పదవుల కోసం బాబాయిని చంపిన ఘటన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడైనా ఉందా? ఇప్పటికీ సిఎం నిందితులకు కొమ్ముకాస్తున్నారు. నారాసుర రక్త చరిత్ర అని దొంగపత్రికలో రాయించిన తప్పుడు కథనాలకు చంద్రబాబు, లోకేష్ కు జగన్ క్షమాపణ చెప్పాలని మద్దిపాటి వెంకటరాజు డిమాండ్ చేశారు.

# టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



- **ఈ ఏడాది వర్షాలతో రెండుసార్లు పంటను కోల్పోయారు**
- **ఉద్యాన పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది**
- **ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి: మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 20: భారీ వర్షాల వలన ఈ ఏడాది వరుసగా టమోటా పంట రెండు సార్లు దెబ్బతిందని.. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్ చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి మండలం, ముత్తవకుంట్ల గ్రామ పరిసరాల్లో దెబ్బతిన్న పంటలను ఆమె పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు, బాధిత రైతులతో పొలాల్లో పర్యటించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటను చూపిస్తూ రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కేవలం ముత్తవకుంట్ల గ్రామంలోనే సుమారు 6వందల ఎకరాల టమోట పంట వేశారని.. అయితే వర్షాల కారణంగా ఈ పంట మొత్తం దెబ్బతిందన్నారు. ఇదే ఏడాది ఏప్రిల్ తరువాత సాగు చేసిన పంట కూడా ధరలు లేక, భారీ వర్షాల వలన దెబ్బతిందన్నారు. ఇలా ఒక ఏడాది వరుసగా రెండు సార్లు పంట దెబ్బతినడం వలన రైతులు ఆ భారాన్ని తట్టుకోలేక పోతున్నారని అన్నారు. ఒక్కో రైతు ఎకరాకు 50వేల వరకు పెట్టుబడి పెట్టి మొత్తం నష్టపోయారన్నారు. అలాగే దోస, మిరప, వంకాయ, వేరుసెనగ ఇతర రకాల పంటలను కూడా నియోజకవర్గంలో చాలామంది రైతులు నష్టపోయారని.. వెంటనే ఆ నష్టాన్ని అంచనా వేయాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు. వర్షాల వలన నష్టం జరిగి ఇన్నిరోజులు గడుస్తున్నా.. అధికారులు పంటల వైపు కనీసం అడుగు పెట్టలేదన్నారు. మరి అధికారులే ఇలా ఉంటే ప్రభుత్వానికి ఎవరు నివేదికలు పంపుతారు.. రైతులకు ఎప్పుడు నష్టపరిహారం వస్తుందని ఆమె ప్రశ్నించారు. ఇక దీనిపై స్పందించాల్సిన నాయకులు తమకేం సంబంధం లేదన్నట్టు ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి రైతులను ఆదుకోవాలని సునీత డిమాండ్ చేశారు.

### బూతుల మంత్రుల మధ్యలో ఉండే జగన్‌రెడ్డి

# బూతుల గురించి మాట్లాడటమా?

## మాజీ మంత్రి పీతల సుజాత

అమరావతి, అక్టోబరు 20(చైతన్యరథం): నిత్యం బూతుల మంత్రుల మధ్యలో ఉండే జగన్‌రెడ్డి బూతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... నిత్యం బూతులు వల్లించే వారితోనే పాలనచేస్తున్న జగన్‌రెడ్డి బూతులు, భాష గురించి మాట్లాడుతుంటే గురివింద గింజ గుర్తొస్తోంది. మహిళలు ఎవరి హయాంలో గౌరవంగా తలెత్తుకు తిరిగారో, ఎవరి పాలనలో కన్నీళ్లతో విలపిస్తున్నారో చర్చించడానికి ముఖ్యమంత్రి సిద్ధమా? ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుని బంగాళాఖాతంలో కలపాలని,కాల్చిచంపాలని,నడిరోడ్డుపై ఉరితీయాలని అన్నప్పుడు జగన్‌రెడ్డికి భాష గుర్తులేదా? ఇళ్లలో నుంచి బయటకురాని ఆడవారిని తన పేటీఎం బ్యాచ్‌తో మానసికంగా వేధించి, వారితో కన్నీళ్లు పెట్టించిన జగన్, బూతుల గురించి రాగాలు తీయడం సిగ్గుచేటు. డ్రైనేజీనోళ్లేసుకున్న వారితో పనికిరాని పాలన చేస్తున్న జగన్ రెడ్డి, తానేదో సచ్ఛీలుడైనట్లు తనను బూతులు తిడుతున్నారంటూ నంగనాచి కబుర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఏం చేస్తున్నాడో, ఏం మాట్లాడుతున్నాడో జగన్‌రెడ్డి ఆలోచించాలి. చంద్రబాబునాయుడిని చెప్పులు, చీపుర్లతో కొట్టాలని, నడిరోడ్డుపై ఉరితీయాలని,



కాల్చిపడేయాలని పిచ్చిపిచ్చిగా వాగలేదా? వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులువాడే పదజాలం, బూతులు, వారి వ్యవహార శైలి జగన్‌కు ప్రవచనాల్లా వినిపిస్తున్నాయా? తెలుగు భాష సిగ్గుతో తలదించుకునేలా దాన్ని బూతుల మయం చేసింది ముఖ్యమంత్రి, మంత్రులు కాదా? జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు ఆడవాళ్లని కూడా ఎంత దారుణంగా అవమానించారో గుర్తులేదా? తన భార్యని ఏదో అన్నారని, మంత్రులకు వార్నింగ్ లు ఇచ్చి, వారి పదవులు పీకేస్తానని హూంకరించిన జగన్ రెడ్డికి, ఇతర ఆడవాళ్లను అంటే వారెలా బాధ పడతారో తెలియదా? తన పాలనలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా, తన పేటీఎం బ్యాచ్ ఆ బాధితులను మానసికంగా వేధించినా ముఖ్యమంత్రి ఏనాడైనా వారి పక్షాన మాట్లాడాడా? ఇళ్ల నుంచి బయటకు రాని ఆడవాళ్ల వ్యక్తిత్వాలను హననం చేసింది మీరు, మీ చిల్లర బృందం కాదా జగన్ రెడ్డి?

### బూతుపురాణం వారికే తగులుతుంది

చెరపకురా చెడేవు అన్నట్లుగా జగన్ రెడ్డి, అతని గ్యాంగ్ వాడిన బూతు పురాణం, ఇప్పుడు వారికే తగులుతోంది. డ్రైనేజీ లాంటి నోళ్లతో, దారుణమైన వెకిలిచేష్టలతో ఇంట్లోని ఆడవాళ్లు కూడా అసహ్యించుకునే పరిస్థితి వైసీపీ నేతలు తెచ్చుకున్నారు. తాడేపల్లి ప్యాలెస్ దాటి జగన్ బయటకువస్తే, మహిళలకు ఎవరి హయాంలో గౌరవం లభించిందో, ఎవరి పాలనలో సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందో ఆయనతో చర్చకు తాము సిద్ధం. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, వారికి గుర్తింపునిచ్చింది స్వర్గీయ ఎన్టీఆర్ అయితే, ఆడబిడ్డలకు అన్నగా, వారి కష్టసుఖాల్లో తోడునీడగా నిలిచింది చంద్రబాబు. తెలుగుదేశంపార్టీలో గానీ, ప్రభుత్వంలో గానీ మహిళల్ని కించపరిచి, వారితో కన్నీరు పెట్టించిందిలేదు. తన నియోజకవర్గంలో తన పని అయిపోతుందని రోజా తెలుసుకుంటే మంచిది. విశాఖ విమానాశ్రయంలోఆమె హావభావాలు, వెకిలివేషాలు ఎలా ఉన్నాయో చూశామని సుజాత అన్నారు.

# కేంద్రంపై ఒత్తిడి తేకుండా కమిటీలతో కాలయాపనా?

- బోయ/వాల్మీకుల వ్యతిరేక ప్రభుత్వమిది
- కమిటీ ఏర్పాటుతో మరణశాసనం లిఖించుకున్న జగన్‌రెడ్డి
- ఎమ్మెల్సీ బీటీ నాయుడు

కర్నూలు, అక్టోబరు 20(చైతన్యరథం): బోయ/వాల్మీకుల రిజర్వేషన్లపై గత ప్రభుత్వంలోనే నివేదిక వస్తే, ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేయడం ముమ్మాటికీ కాలయాపన చేయడం, వారిని దగా చేయడమేనని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. బెంతొరియా, వాల్మీకి/బోయలపై అధ్యయనానికి శామ్యూల్ ఆనంద కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేయడం ముమ్మాటికీ వారిని వంచించడ మేనని గురువారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. తమ ప్రభుత్వంలోనే ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ నివేదిక మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఆ తీర్మానం విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించాల్సింది పోయి కమిటీల ఏర్పాటు మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అడ్డగోలుగా భూములు దోచుకోవడానికి, కాంట్రాక్టుల పేరుతో ప్రజల సొమ్ము దోచుకోవడానికి ఎలాంటి విచారణ కమిటీలు ఏర్పాటు చేయకుండా కట్టబెడతారరు గానీ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన బోయ, వాల్మీకులకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో కమిటీల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు.

### బోయలకు న్యాయం కోసం అన్ని చర్యలు తీసుకున్న టీడీపీ ప్రభుత్వం

బోయ, వాల్మీకులను సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సహించడంకోసం తెలుగుదేశంప్రభుత్వ హయాంలో అన్నిరకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బోయల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ. 164 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. బోయల్ని ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకుంటున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంత వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. తాజాగా 15 జాతుల్ని ఎస్టీల్లో చేర్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు గుర్తుచేశారు. అందులో వాల్మీకి/బోయలను ఎస్టీల్లో చేర్చే అంశంపై జగన్‌రెడ్డి కనీసం నోరెత్తకపోవడం దగా చేయడం కాదా అని అడిగారు. కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన సమయంలో కమిషన్



పేరుతో కాలయాపన చేయడం బోయల భవిష్యత్తుకు మరణ శాసనం రాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి తక్షణమే కమిషన్ ఏర్పాటు జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై ఒత్తిడి చేసి ఏపీ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదింపజేయాలన్నారు. లేకుంటే, రాష్ట్రంలోని బోయలంతా ఏకమై జగన్ రెడ్డి ప్రభుత్వానికి మరణశాసనం లిఖించడం ఖాయమని బీటీ నాయుడు హెచ్చరించారు.

# రూ.40 వేల కోట్ల విలువైన భూములు కొట్టేసిన జగన్‌రెడ్డి

- భూముల హక్కులంటూ శ్రీరంగనీతులు చెబుతున్నాడు
- రైతుల భూములపై నీ ఫోటోలు ఏంటి జగన్‌రెడ్డి?
- జేట్యాక్స్ కోసమే భూముల జాబితా తారుమారు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి, అక్టోబరు 20(చైతన్యరథం): 41 నెలల్లో రూ.40వేల కోట్ల విలువైన భూములను జగన్‌రెడ్డి కొట్టేశాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వేల కోట్ల విలువైన భూములు కొట్టేసి ఈ రోజు భూముల హక్కులు, సర్వేలు అంటూ శ్రీరంగనీతులు చెబుతున్నాడు. రైతుల భూములపై నీ ఫోటోలు ఏంటి జగన్‌రెడ్డి? 2018లో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 575ని, 2022 అక్టోబరు 7న జీవోఎం.ఎస్.నం-667గా ఎందుకుమార్చాడో జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం చెప్పాలి. 41 నెలల పాటు టీడీపీ ప్రభుత్వమిచ్చిన జీవోని తొక్కిపెట్టి, చుక్కల భూముల సమస్యలకు తానే పరిష్కారం కనుగొన్నట్లు జగన్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నాడు.

గ్రామాల్లో 4అడుగులేస్తే సచివాలయం, 4 అడుగులువేస్తే రైతుభరోసా కేంద్రం... డాక్టర్ కనిపిస్తారా? 4 అడుగులు వేస్తే నాలుగు గుంతల్లో పడి బొక్కలు విరగ్గొట్టుకుంటున్నారు జగన్ రెడ్డి. ఒక హత్య-100 ప్రశ్నలు (వివేక హత్యకేసు) అనే కథకు అవనిగడ్డలో ముఖ్యమంత్రి సమాధానం చెబుతాడనుకుంటే, కట్టుకథలు, శ్రీరంగనీతులు వల్లేవేశాడు. రాష్ట్రంలోని భూముల సమస్య పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం గతంలోనే భూధార్ ప్రాజెక్టును అమలుచేసింది. పైలట్ ప్రాజెక్ట్ కింద జగ్గయ్యపేటలో అమలుచేసి, దశాబ్దాల నుంచి రైతులు ఎదుర్కొంటున్న భూవివాద సమస్యలకు పరిష్కారం చూపించింది. అవేవీ ప్రజలకు తెలియవన్నట్లు జగన్‌రెడ్డి ఇప్పుడు మీ భూమి-మీ హక్కు అంటూ శ్రీరంగనీతులు చెబుతున్నాడు.

## జేట్యాక్స్ కోసమే భూముల జాబితా తారుమారు

జేట్యాక్స్ వసూళ్ల కోసమే జగన్‌రెడ్డి నిషేధిత భూముల జాబితాను తారుమారు చేస్తున్నాడు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలంలో భూధార్ అమలు చేసి, అద్భుతమైన ఫలితాలు సాధించారు. అదేవిధంగా 1954కు పూర్వం కేటాయించిన ప్రభుత్వ భూముల సమస్య పరిష్కారానికి కూడా ప్రత్యేకంగా జీవో తీసుకొచ్చారు. ఇవేవీ ప్రజలకు తెలియవన్నట్లు అవనిగడ్డలో ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్పుకొచ్చాడు. 40 నెలల్లో జగన్‌రెడ్డి భూదోపిడీ పర్వం యథేచ్ఛగా కొనసాగించి, రూ.40 వేల కోట్ల విలువైన భూములు కబ్జాచేశాడు. అవనిగడ్డ పేరుని ఆవనిగడ్డ అంటున్న ముఖ్యమంత్రి ముందుగా, నవంబరు 16, 2018న చంద్రబాబు ప్రభుత్వమిచ్చిన జీవోఎం.ఎస్.నం 575 గురించి తెలుసుకొని మాట్లాడితే బాగుండేది. 1954కి పూర్వం కేటాయించిన ప్రభుత్వ భూములకు 1908 రిజిస్ట్రేషన్ చట్టంసెక్షన్ 22ఏ నుంచి తొలగిస్తూ ఇచ్చిన జీవో అది. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన జీవో 575లో చాలా స్పష్టంగా 18-06-1954కి ముందు కేటాయించిన అసైన్డ్ భూములకు 1908 రిజిస్ట్రేషన్ చట్టం నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు దానివల్ల రెవెన్యూ సమస్యలకు, కోర్టు కేసులకు పరిష్కారం లభిస్తుందని పేర్కొనడం జరిగింది. 2018లో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 575ని కాదని, దాన్ని 2022 అక్టోబరు 7న జీవోఎం.ఎస్.నం-667గా ఎందుకు మార్చాడో జగన్‌రెడ్డి,ఆయన ప్రభుత్వం చెప్పాలి. 40నెలల పాటు టీడీపీ ప్రభుత్వమిచ్చిన జీవోని తొక్కిపెట్టి, చుక్కల భూముల సమస్యలకు తానే శాశ్వత పరిష్కారం కనుగొన్నట్లు జగన్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నాడు.

## భూదోపిడీ చేసేసి, ఇప్పుడు నీతులా?

జగన్‌రెడ్డి చెప్పుచేతుల్లో ఉండే కొందరు కలెక్టర్లతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూములన్నీ అడ్డగోలుగా దోచేసి, ఇప్పుడు ఏమీ తెలియనట్లు మాట్లాడుతున్నాడు. ఒక్క విశాఖపట్నంలోనే 40వేల కోట్ల విలువైన భూములకు 70వేల రిజిస్ట్రేషన్లు జరగడంలోని మతలబు ఏంటో ముఖ్యమంత్రి చెప్పాలి? ఆయనే భూమ్మీద కొత్తగా భూసర్వే చేపట్టినట్లు, డ్రోన్‌లు తానే కనిపెట్టినట్లు, సర్వేయర్లను తానే తయారు చేసినట్లు మాట్లాడుతున్నాడు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇద్దరు రైతుల మధ్య ఉన్న భూవివాదానికి సంబంధించిన సరిహద్దు సమస్యకు ఈ ముఖ్యమంత్రి ఇన్నేళ్లలో పరిష్కారం చూపించాడా అని ప్రశ్నిస్తు న్నాం. ఈనామ్, వక్ఫ్ భూములు, అసైన్డ్ ల్యాండ్స్ ఎన్ని కొట్టేశారో చెప్పండి? వక్ఫ్ భూములపై కన్నేసిన పైరవీ రాజ్ ఎవరో మాట్లాడరు. విజయసాయిరెడ్డి భూకబ్జాలపై, ధర్మాన ప్రసాదరావు కాజేసిన 70 ఎకరాల గురించి జగన్‌రెడ్డి నోరెత్తడు. సర్వీస్ ఈనామ్స్‌కు సంబంధించిన రెసిడెన్షియల్ ఆర్డినెన్స్ ఏ ప్రభుత్వంలో వచ్చింది? చంద్రబాబు ప్రభుత్వం చేసినవి జగన్‌రెడ్డి కళ్లకు కనిపించడంలేదా? 100 ఏళ్ల నుంచి ఉన్న సమస్యలకు తానే పరిష్కారం కనుగొన్నట్లు జగన్‌రెడ్డి సొల్లు కబుర్లు చెబుతుంటే నమ్మడానికి ఎవరూ సిద్ధంగాలేరు.

## ప్రజల భూములపై నీ ఫోటోలు ఏంటి జగన్ రెడ్డి?

ఈరోజు ఉండి రేపు వెళ్లే జగన్ రెడ్డి ఫోటో రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై వేయడమేంటి? మూరు? డు చెప్పాడని తప్పులుచేసే సీనియర్ అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారు. ముఖ్యమంత్రి బొమ్మలేసి తైతక్కలాడతామంటే చూస్తూ ఊరుకోవాలా? 12 పేజీల పట్టాదార్ పుస్తకంలో 8 పేజీల్లో జగన్ రెడ్డి ఫోటోలా? ఏమిటీ ప్రచారపిచ్చి? రైతుల భూమికి నీ హామీ ఏంటయ్యా?

మహాత్మా గాంధీ తీసుకొచ్చిన గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచిన జగన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ గొప్పదా? రైతు భరోసా కేంద్రాల్లో జరిగే అడ్డగోలు దోపిడీ, అవకతవకలు కోకొల్లలు. రైతులకే తెలియకుండా వారి భూముల్ని కాజేసే స్థాయికి రైతుభరోసా సిబ్బంది, వాలంటీర్లు వచ్చారు. మైలవరం మండలం పుల్లూరు గ్రామంలో ఈక్రాప్ ఈకేవైసీ అవకతవకలపై రైతుభరోసా సిబ్బంది అంతా గత సంవత్సరం సస్పెండ్ అయ్యారు. ఈ ఏడాది కూడా రమణ అనే రైతు ఫిర్యాదుపై సబ్‌కలెక్టర్ కొద్దిరోజుల్లో విచారణ చేయనున్నారు. ఇలా చెబితే చాలానే ఉన్నాయి. రైతుల పంటబీమా సొమ్ము, ఇన్ పుట్ సబ్సిడీ, ధాన్యం కొనుగోళ్ల తాలూకా సొమ్ము అంతా రైతుభరోసా కేంద్రాల సిబ్బంది, స్థానిక వైసీపీ నేతల జేబుల్లోకే వెళ్తున్నాయి. 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రకెళ్లినట్లు, ప్రతిపక్ష నేతను, ఆయన కుటుంబాన్ని బూతులతో తిట్టించి పైశాచిక ఆనందం పొందిన జగన్ తనను బూతులు తిడుతున్నారంటున్నాడు. అసలు బూతుల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌రెడ్డికి ఉందా?

## ఒక హత్య-100 ప్రశ్నల కథపై సీఎం ఎందుకు మాట్లాడడు?

తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి ఈరోజు బయటకు వస్తే, బాబాయ్ గొడ్డలిపోటు గురించి మాట్లాడతాడేమో అని ప్రజలు అనుకున్నారు! వివేక హత్యకేసులో సీబీఐ వేసిన ఛార్జ్ షీట్ లోని వివరాలు, వ్యక్తుల పేర్లు చూస్తే జగన్‌రెడ్డి బాగోతం అర్థమవుతోంది. వివేకానందరెడ్డి మృతదేహానికి కుట్లు వేసింది ఎవరు జగన్ రెడ్డి? సీబీఐ ఛార్జ్ షీట్‌లో అవినాశ్‌రెడ్డి పేరు సంగతేంటి? అప్రూవర్ దస్తగిరి వాంగ్మూలం సంగతేంటి? వివేక హత్య కోసం సుపారీ ఇచ్చిన పెద్దతలకాయ ఎవరు? హంతకులతో కుమ్మక్కై, వారిని కాపాడటానికి సీబీఐని అడ్డుకుంది ఎవరు? వివేక హత్యకేసు విచారణ సీబీఐకి అప్పగించాలని, తరవాత దాన్ని ఎందుకు వెనక్కు తీసుకున్నాడు? దస్తగిరి గన్ మెన్లను ఎందుకు తొలగించారు? తనకు ప్రాణభయం ఉందని దస్తగిరి ఎస్పీకి చెబితే ఎందుకు అతను హేళనగా మాట్లాడాడు? జిల్లా ఎస్పీ, డీజీపీ దస్తగిరికి ఎందుకు ధైర్యం చెప్పలేకపోతున్నారు? శంకరయ్యను బెదిరించింది ఎవరు? అతనికి ఇచ్చిన పోస్టింగ్ లు, ప్రమోషన్ల కథేంటి? ఇలా ఒక హత్య-100 ప్రశ్నలు అనే కథకు అవనిగడ్డ సభలో ముఖ్యమంత్రి సమాధానం ఎందుకు చెప్పలేకపోయాడు? సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసిన తరవాత కూడా జగన్ రెడ్డి తన పదవికి ఎందుకు రాజీనామా చేయడు?. తండ్రిని చంపిన వారిని శిక్షించడానికి వివేక కుమార్తె సునీత ఢిల్లీలో చెమటలు కక్కుతూ తిరుగుతుంటే, జగన్ రెడ్డి తాడేపల్లి కొంపలో తాపీగా ఏసీలో కూర్చోవడం ఏమిటి? ఇలా ప్రజల మనస్సుల్లో ఉన్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ముఖ్యమంత్రి పరనింద, ఆత్మస్తుతి ప్రసంగాలతో ప్రజలను ఏమార్చాలని చూస్తున్నాడని దేవినేని మండిపడ్డారు.

# వివేక హత్యకేసుపై సుప్రీం కోర్టు నిర్ణయం జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- నైతిక బాధ్యతతో జగన్‌రెడ్డి రాజీనామా చేయాలి
- మాజీ మంత్రి కేఎస్ జవహర్

రాజమండ్రి, అక్టోబరు 20(చైతన్యరథం): వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలన్న సుప్రీం కోర్టు నిర్ణయం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టని మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక వీడియోను మీడియాకు విడుదల చేశారు. వైఎస్ వివేక హత్యకేసులో విచారణకు సహకరించనందుకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం జగన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వీడియోలోని ఆయన మాటలు యథాతథంగా... కేసు విచారణ ఏపీలో జరిగితే కొలిక్కిరాదన్న అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలపై జగన్‌రెడ్డికి సిగ్గుగా అనిపించడం లేదా? వైఎస్ వివేకాకుమార్తె, జగన్‌రెడ్డి సోదరి వైఎస్ సునీత తన తండ్రి హత్య కేసును ఇతర రాష్ట్రానికి బదలాయించమని కోరడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. వివేకా హత్యకేసును ఛేదించలేకపోయిన డీజీపీ కూడా తన పదవికి రాజీనామా చేయాలి. వివేకా కేసులో వైఎస్ అవినాష్‌రెడ్డి ముమ్మాటికి నేరస్థుడు. నేరస్థుడిని కాపాడేందుకు జగన్ రెడ్డి పడుతున్న తాపత్రయాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. వైఎస్ సునీతారెడ్డికి ఏపీ పోలీసులపై నమ్మకం లేదు. అందుకే తన తండ్రి హత్య కేసును పక్కరాష్ట్రాలకు బదలాయించమని కోరుతున్నారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన బాబాయ్ వైఎస్ వివేకా హత్య కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. సొంత బాబాయి కేసునే పక్కదారి పట్టిస్తున్న జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకి ఏం మేలు చేయగలడు? కేసులో ముద్దాయిగా ఉన్న అవినాష్‌రెడ్డిని జగన్ కాపాడటం దేనికి సంకేతం? తన అన్న ముఖ్యమంత్రి అయి ఉండీ న్యాయం జరక్క సునీతారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సి రావడం బాధాకరం.



## ముఖ్యమంత్రి పదవికి జగన్‌రెడ్డి అనర్హుడు

ప్రజలకు వైసీపీ ప్రభుత్వంపై నమ్మకం పోయింది. నేరాలను ప్రోత్సహిస్తూ నేరస్థులకు అండగా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడు. కేసు విచారణలో సీబీఐకి జగన్‌రెడ్డి సహకరించడం లేదు.నేరస్థులను జగన్‌రెడ్డి ఏ విధంగా కాపాడతారు? తన అధికార దాహం కోసం జగన్మోహన్‌రెడ్డి బంధుత్వాలను సైతంలెక్కచేయడంలేదు. వైఎస్ వివేకాహత్య సహా అరాచక పాలనా విధానాలపై రాష్ట్రం మొత్తం జగన్ రెడ్డివైపు వేలెత్త చూపుతోంది. నేరస్థులను ప్రోత్సహించడం కూడా నేరం చేయడం కిందకే వస్తుంది. అప్రూవర్‌గా మారిన వైఎస్ వివేకా కార్ డ్రైవర్ దస్తగిరి తనకు రక్షణ లేదని, అర్ధరాత్రి బెదిరింపులు వస్తున్నాయని, రక్షణ కల్పించాలని కోరుతున్నాడు. అవినాష్‌రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్ కాపాడుతోంది. ఇప్పటికైనా జగన్‌రెడ్డి తన బాబాయ్ హత్య కేసును ఛేదించేందుకు సహకరించాలని కేఎస్ జవహర్ డిమాండ్ చేశారు.

# జగన్‌రెడ్డి సిగ్గుంటే తక్షణం రాజీనామా చేయాలి

- బాబాయి హత్యకేసు విచారణకు మోకాలడ్డుతున్న జగన్
- గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించి డ్రామాలాడారు
- మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ

అమరావతి,అక్టోబరు 20(చైతన్యరథం): బాబాయ హత్యకేసు విచారణకు మోకాలడ్డుతున్న జగన్‌రెడ్డి సిగ్గుంటే తక్షణం రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించి ఓట్ల కోసం డ్రామాలాడారు. ముఖ్యమంత్రి అయ్యాక జగన్ రెడ్డి అధికార దుర్వినియోగంతో వివేకాహత్యకేసు విచారణకు మోకాలడ్డారు.

కేసు విచారణలో రాష్ట్రప్రభుత్వ తీరుని సుప్రీం కోర్టు తప్పుపట్టినందున ముఖ్యమంత్రికి సిగ్గుంటే తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి.వివేక కుమార్తె సునీత సుప్రీం కోర్టులో వేసిన పిల్‌లోని అంశాలతో సీబీఐ ఏకీభవించడంపై ముఖ్యమంత్రి ఏంచెబుతారు? ఏపీ ప్రభుత్వం వివేక హత్యకేసుని నీరుగార్చడానికి చేసిన ప్రయత్నాలను సీబీఐ సుప్రీంకోర్టుకి నివేదించాక కూడా జగన్‌రెడ్డి స్పందించడా?

వివేకానందరెడ్డిని అతికిరాతకంగాచంపించిన జగన్‌రెడ్డి,హత్యను చంద్రబాబు, లోకేశ్‌లకు ఆపాదించి, ఎన్నికల్లో లబ్ధిపొందడానికి చేయాల్సిన నీతిమాలిన పనులన్నీ చేశాడు. విజయసాయిరెడ్డి సహా మరికొందరు జగన్‌రెడ్డికి హత్యతో సంబంధమే లేదన్నట్లుగా కట్టు కథలుచెప్పారు. తనసాక్షి మీడియాలో తాటికాయంత అక్షరాలతో తప్పుడురాతలు, నీతిమాలిన కథనాలు రాయించాడు.ఆఖరికి అధికారం దక్కించుకోవాలన్న యావతో సొంత తల్లి, చెల్లిని ప్రజల్లోకి పంపి, చిలువలు, పలువులుగా దుష్ప్రచారం చేయించాడు. వారిని తన స్వలాభానికి వాడుకొని, అవసరం తీరగానే ఇద్దరినీ గాలికి వదిలేశాడు. వారినే అలా చేసిన జగన్‌రెడ్డి, బాబాయ్ హత్య కేసువిచారణను సక్రమంగా జరిపి, నిందితులను శిక్షిస్తాడా? ఆ నమ్మ కంలేకనే సునీత తన తండ్రిని చంపినవారిని శిక్షించడం కోసం ఒంటరిపోరాటంచేసింది.హత్యజరిగి ఏళ్లు గడుస్తున్నా, అసలు నిందితులను పట్టు కోలేక పోవడానికి, సీబీఐ విచారణ సక్రమంగా జరక్క పోవడానికి రాష్ట్రప్రభుత్వ వైఖరే కారణమని, కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీచేయాలని సునీత సుప్రీం కోర్టును కోరారు.



## సీబీఐ చార్జ్ షీట్ లో అవినాష్ రెడ్డి పేరు

వివేక హత్యకేసులో సీబీఐవేసిన ఛార్జ్‌షీట్‌లో ఎంపీ అవినాశ్ రెడ్డి పేరుంది. హత్యకు రూ.50కోట్ల సుపారీ ఇచ్చారని కూడా పేర్కొన్నారు. అప్రూవర్ దస్తగిరి ఈ హత్యకేసులో శివశంకర్‌రెడ్డి, ఎర్రగంగి రెడ్డితో పాటు, చాలా బలమైన వ్యక్తులు ఉన్నారని చెప్పి నట్లు కూడా సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఆ బలమైన వ్యక్తులు ఎవరు? విచారణను అడ్డుకుంటున్న అదృశ్యశక్తి ఎవరు? విచారణసక్రమంగా జరగకుండా మోకాలు అడ్డుతున్నది ఎవరు? సాధారణ,మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు పేరు ప్రఖ్యాతులున్నవారిని లాయర్లుగా పెట్టుకోగలరా? వారికి అంతస్తోమత ఉందా? ఈ ప్రశ్నలన్నింటికీ ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. హత్య జరిగినప్పుడు ఘటనా స్థలానికి వెళ్లిన సీఐ శంకరయ్య, అక్కడ సాక్ష్యాలు తారుమారు చేయడానికి సహకరించాడు. తరువాత ఈ ప్రభుత్వం అతనికే ప్రమోషన్ ఇచ్చి, కోరుకున్న చోట పోస్టింగ్ ఇచ్చింది. ఎందుకలా చేసిందో, ఎవరిని కాపాడటానికి చేసిందో ముఖ్యమంత్రికి తెలియదా? సీబీఐ విచారణను అడ్డుకునే క్రమంలో ఆ విభాగానికి చెందిన అడిషనల్ ఎస్పీపై ఏపీ పోలీసులు తప్పుడు కేసులుపెట్టడం హత్యకేసులోనిముద్దాయిలతో ప్రభుత్వ కుమ్మక్కుకు నిదర్శనం కాదా?వివేకాహత్యకేసులో అసలుముద్దాయిలను పట్టుకోవాలన్న చిత్తశుద్ధి ముఖ్య మంత్రికి ఉంటే, తక్షణమే ఆయన తన పదవి నుంచి వైదొలిగి, సీబీఐకి సహకరించాలనిడిమాండ్ చేస్తున్నాం.

## మంత్రి కారుమూరి ఆగడాలు భరించలేకే టీడీపీలో చేరిన అతని అనుచరులు

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరాచకాలు,అవినీతి ఎక్కువైపోయి, సొంత క్యాడర్‌నే పట్టించుకోలేని విధంగా తయారయ్యాడు. మంత్రి చర్యలతో విసిగిపోయిన ఆయనఅనుచరులు, అభిమానులు నేడు టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. కారుమూరిని సొంతపార్టీ వారే ఛీ కొడుతున్నారు.అదేమీ పట్టించుకోకుండా ఆయనదాచుకునే పనిలో నిమగ్నమయ్యాడని రాధాకృష్ణ చెప్పారు.

# ఎమ్మెల్యే తోపుదుర్తి దురాగతాలకు బలవుతున్న కురబలు

- ప్రశ్నించేవారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులు
- 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేని జిల్లా నుంచి తరిమికొడతాం
- ఎంపీ గోరంట్ల అండతో ఇసుక, మైనింగ్ అక్రమాలు
- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్



అమరావతి, అక్టోబరు 20(చైతన్యరథం): జగన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, అరాచకాలు ఎక్కువయ్యాయని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్ మండి పడ్డారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యులు అవినీతి, అక్రమాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యుల అరాచకాలకు అంతులేకుండా పోయింది. బీ.ఆలేరు గ్రామంలో కురబ వర్గానికి చెందిన అలి వేలమ్మపై వైసీపీ నేత గంగాధర్‌రెడ్డి కిరాతకంగా దాడిచేశాడు. ఆమెకు అండగా నిలిచానన్న అక్కసుతో నాపై తప్పుడు కేసులు పెట్టించి, రౌడీషీట్లు తెరిపించారు. పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు 2017లో బీ.ఆలేరు గ్రామ దళితులకు 270 ఇంటి పట్టాలు పంపిణీచేస్తే, వైసీపీ వచ్చాక ప్రకాశ్‌రెడ్డి ఆ పట్టాలను రద్దు చేయించాడు. దళితులకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించానన్న అక్కసుతో తప్పుడు కేసులతో వేధిస్తున్నారు. మా గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నాకు ఏమీ సం బంధం లేకపోయినా నాపై సెక్షన్ 307 కేసు పెట్టారు. కొడవలితో నరికానని పోలీసులు తప్పుడు కేసు పెట్టారు. అనంతపురం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సెక్షన్ 323 కింద కేసు పెట్టారు. తెలుగుదేశంపార్టీ పక్షాన పనిచేస్తున్నాననే నాపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ప్రకాశ్ రెడ్డి, ఆయన సోదరులు, ఎంపీ గోరంట్ల మాధవ్ అండతో ఇసుక, మైనింగ్ మాఫియాలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల్ని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో మూడు ప్రాజెక్టులు కడతానని ప్రకాశ్‌రెడ్డి గతంలో చెప్పాడు. దానికి సంబంధించి ఎక్కడా చిన్న ఇటుక కూడా వేయలేదు. ప్రకాశ్‌రెడ్డి పెట్టించే అక్రమ కేసులకు మేము భయపడేది లేదు. 2024 ఎన్నికల్లో ప్రకాశ్‌రెడ్డికి, ఆయన కుటుంబానికి రాజకీయంగా సమాధి కట్టే తీరుతాం.

### ప్రకాశ్ రెడ్డిని తరిమికొడతాం

అనంతపురం జిల్లాలోనే లేకుండా ప్రకాశ్ రెడ్డిని తరిమికొడతాం. 2019 ఎన్నికల్లో ప్రకాశ్ రెడ్డి కురబలను, వాల్మీకులను ప్రలోభపెట్టి పదవులు ఆశ చూపి అధికారంలోకి వచ్చాడు. ఇప్పుడేమో ఓటేసిన కురబల పైనే కక్షసాధింపులకు పాల్పడుతున్నాడు. మా గ్రామంలో గొడవ జరుగుతోందని నేనే స్వయంగా సీఐకి ఫోన్ చేసి చెప్పాను. కానీ, నేనే గొడవకు కారణమన్నట్లు తప్పుడు కేసులు పెట్టారు. పోలీసుల తీరును ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నట్లు పరశురామ్ వాపోయారు.

# 100 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

అమరావతి, అక్టోబరు 20(చైతన్యరథం): తణుకు రూరల్ మండలం తేతలి గ్రామం, ఇరగవరం మండలం సూరంపూడి గ్రామాలకు చెందిన 100 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, తణుకు మాజీ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ అవినీతి, అరాచక విధానాలతో వైసీపీ పతనం మొదలైందని, పెద్ద ఎత్తున వైసీపీ నేతలు తెలుగుదేశంపార్టీలో





చేరుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో మట్టా వెంకట్, మట్టా నాగేశ్వరరావు, కట్టా శ్రీరాంమూర్తి, భూపతిరాజు, వెంకటరామరాజు తదితరులు ఉన్నారు.



# గోదావరి వాసుల నీరాజనాల మధ్య మహాపాదయాత్ర!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనపర్తి)

అమరావతి రైతుల మహాపాదయాత్రకు గోదావరి జిల్లాల్లో అనూహ్య స్పందన లభిస్తోంది. తమ గ్రామాల గుండా వెళ్తున్న మహాపాదయాత్రకు స్థానికులు మేళతాళాలు, బాజాభజంత్రీలతో ఎదురేగి ఘనస్వాగతం పలుకుతున్నారు. 39వ రోజు అమరావతి రైతుల మహాపాదయాత్ర మండపేట నియోజకవర్గం కేశవరం నుంచి గురువారం ప్రారంభమైంది. మధ్యాహ్నం అనపర్తిలో భోజన విరామం తీసుకొని రామవరం వరకు 14కిలోమీటర్ల పొడవున యాత్ర కొనసాగింది. మండపేట టిడిపి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఇన్చార్జి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నేతృత్వంలో పెద్దఎత్తున రైతులు, స్థానిక ప్రజలతో పాదయాత్ర ప్రాంతానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. ఆయా ప్రాంతాల్లో చిన్నారులమొదలు వయోవృద్ధుల వరకు తరతమ భేదం లేకుండా పాదయాత్ర చేస్తున్న రైతులపై అభిమానవర్షం కురిపిస్తున్నారు. పలు ప్రాంతాల్లో దళిత సంఘాల నేతలు పాదయాత్రకు నీరాజనాలు పలికారు.



## అడ్డుకునేందుకు ప్రభుత్వం పన్నాగం: శివారెడ్డి

అమరావతి జేఏసీ కన్వీనర్ శివారెడ్డి మాట్లాడుతూ... పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని ప్రభుత్వం రోజుకో పన్నాగం పన్నుతోందన్నారు. తమకు రక్షణ కావాలని కోరితే..మామీద కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 3ఏళ్ళలో 12లక్షల కోట్ల రూపాయలు అప్పులు, వివిధ మార్గాల్లో ప్రభుత్వం తెచ్చింది.మరి ఉత్తరాంధ్రపై ప్రేమ ఉంటే పైసా కూడా ఎందుకు ఖర్చుచేయలేదు చెప్పాలని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని ఆరోపించారు.

## పార్లమెంటు సభ్యుడివా... బజారురౌడీవా: తిరుపతిరావు

జేఏసీ కోకన్వీనర్ గద్దే తిరుపతిరావు మాట్లాడుతూ... రాజమండ్రిలో ఎంపీ సమక్షంలో దాడి జరిగితే ఫేక్ రైతులు అంటూ పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.మా జేబులు వెతికితే రాళ్ళు ఉంటాయి అని ఎంపీ భరత్ అంటున్నారు. వచ్చి ఏ జేబు వెతుకుతావో వెతుక్కోవాలన్నారు. నువ్వు పార్లమెంట్ సభ్యుడివా.. బజారు మనిషివా? ఎంపీ భరత్ మాపై లేనిపోని ఆరోపణలతో విషం గక్కుతున్నారు, మేము మీపై బురద నీళ్ళు చల్లామా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని అన్నారు. భార్య,పిల్లల సాక్షిగా మీరు నిజం చెబుతున్నారని అనగలరా అని సవాల్ విసిరారు. మేము ఎంపి పట్ల ఎటువంటి తప్పు చేయలేదని ప్రమాణం చేసేందుకు నేను, మా జేఏసీ మొత్తం సిద్ధంగా ఉందని అన్నారు. కేవలం భూ దందాలు,మీ అక్రమవ్యాపారులు పెంచుకునేందుకే విశాఖ రాజధాని అంటున్నారని దుయ్యబట్టారు. వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తుంటే చూసి ఓర్చుకోలేని ప్రభుత్వం మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. భూమికి రైతుకి విడదీయని బంధం అని చెప్పిన ధర్మానకి మా కష్టం కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

## నేటి పాదయాత్ర సాగేదిలా!

అమరావతి మహాపాదయాత్ర 40వరోజైన శుక్రవారం అనపర్తి నియోజకవర్గం రామవరం నుంచి ఉదయం 8.30కి ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి పసలపూడి వరకు కొనసాగి భోజనవిరామం తీసుకుంటారు. పసలపూడి నుంచి రామచంద్రపురం వరకు 14 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుంది.









# జాతీయం
NATIONAL NEWS

# కోల్‌కతా వ్యాపారి ఇంటిపై ఈడీ దాడులు



### భారీగా నగదు, బిట్ కాయిన్ల స్వాధీనం

కోల్‌కతా, అక్టోబరు 20: కోల్‌కతాలో వ్యాపారి ఉమేష్ అగర్వాల్ కార్యాలయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గురువారం దాడులు నిర్వహించింది. మొబైల్ గేమింగ్ యాప్ "ఇ-నగ్గెట్స్" కు సంబంధించిన కేసులో జరిగిన ఈ దాడుల్లో రూ.1.65 కోట్ల నగదు, 44.5 బిట్ కాయిన్ (రూ.7.12 కోట్ల విలువ) తో పాటు పలు కీలక డాక్యుమెంట్లను ఈడీ స్వాధీనం చేసుకుంది. గేమింగ్ యాప్ కేసులో ప్రమేయం ఉన్న మరో కోల్‌కతా వ్యాపారిపై కూడా ఈడీ గత శనివారం దాడులు చేసింది. ఏకకాలంలో ఆరు ప్రాంతాల్లో జరిపిన దాడుల్లో రూ.17 కోట్లు స్వాధీనం చేసుకుంది. 2021 ఫిబ్రవరి 15న పార్క్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌లో ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ దాడులు జరిగాయి.



ఎంపీలో బాణసంచా ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

### నలుగురి మృతి... ఏడుగురికి గాయాలు

మొరెనా, అక్టోబరు 20: మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లా బన్‌మోర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా బాణసంచా తయారుచేస్తున్న ఒక ఫ్యాక్టరీలో గురువారం భారీ పేలుడు సంభవించి నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ప్రభుత్వ అధికారులు జేసీబీతో సహా ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు చంబల్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజేష్ చావ్లా చెప్పారు. ఫ్యాక్టరీలో దీపావళి బాణసంచా తయారు చేస్తుండగా పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి భవనం కూలిపోయింది.

# ల్యాండ్ లైన్ కనెక్షన్లలో జియో నెం.1

### వెనక్కు వెళ్లిపోయిన బీఎస్ఎన్ఎల్

న్యూఢిల్లీ, అక్టోబరు 20: దేశంలో ల్యాండ్ లైన్ కనెక్షన్లలో జియో టెలికం సంస్థ నెంబర్ వన్ స్థానానికి ఎగబాకింది. మొబైల్ వినియోగదారుల సంఖ్యలో జియో ఇప్పటికే అగ్రగామిగా ఉంది. ల్యాండ్ లైన్ కనెక్షన్ల విషయంలో బీఎస్ఎన్ఎల్‌ను వెనక్కి నెట్టేసింది. మొత్తం జియో ల్యాండ్‌లైన్ వినియోగదారుల సంఖ్య 7.35 మిలియన్లకు చేరింది. బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఖాతాదారుల సంఖ్య 7.13 మిలియన్లకు పడిపోయింది. 6.19 మిలియన్ల ల్యాండ్‌లైన్ ఖాతాదారులతో ఎయిర్‌టెల్ మూడో స్థానంలో ఉంది.

22 ఏళ్లుగా టెలికం రంగంలో పాతుకు పోయిన బీఎస్ఎన్ ఎల్‌ను మూడేళ్ల క్రితమే నుంచి ల్యాండ్ లైన్ సర్వీసులు అందిస్తున్న జియో వెనక్కి నెట్టేదయం పారిశ్రామిక వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. దేశంలో ఆగస్టులో మొత్తం ల్యాండ్‌లైన్ వినియోగదారుల సంఖ్య 25.97 మిలియన్లకు చేరుకుంది.

Jio

BSNL

# రైతులకు రూ.50వేల వరకు ప్రోత్సాహకాలు

### మహారాష్ట్ర ప్రభుత్వ కొత్త పథకం

ముంబై, అక్టోబరు 20: మహారాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం గురువారం ఓ కొత్త పథకం ప్రారంభించింది. ఈ పథకం కింద స్వల్పకాలిక రుణాలను పూర్తిగా చెల్లించిన రైతులు రూ.50,000 వరకూ ప్రోత్సాహకాలను అందుకుంటారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చెప్పారు. "మహాత్మా జ్యోతిరావ్ ఫులే ఫార్మర్స్ డెబ్ట్ రిలీఫ్ స్కీమ్"లో భాగంగా ఈ ప్రోత్సాహకాలను రైతులు అందుకుంటారు. 6.90 లక్షల మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.2.500 కోట్లు జమ చేస్తుంది. రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బు వేసిన తొలి రాష్ట్రం క్రెడిట్ మహారాష్ట్రకు దక్కుతుందని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చెప్పారు. వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందాల్సిన




పనిలేదని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారి వెన్నంటే ఉంటుందని తెలిపారు.

మూడు ఆర్థిక సంవత్సరాల్లో (2017-18, 2018-19, 2019-20) రెండు ఆర్థిక సంవత్సరాలు పూర్తి రుణం చెల్లించినవారు ఈ పథకానికి అర్హులు. వచ్చే ఆర్థిక సంవత్సరం జన్ 30 లోగా రుణాలు చెల్లించవచ్చు. తీసుకున్న రుణం మొత్తం రూ.50,00 కంటే తక్కువ ఉంటే,వారు తీసుకున్న మొత్తం రుణానికి సమానంగా ప్రోత్సాహకాలు పొందుతారు. స్వల్పకాలిక రుణాన్ని ఒక బ్యాంకు కంటే ఎక్కువ బ్యాంకుల్లో తీసుకుంటే ఆ రుణాలను పరిగణనలోకి తీసుకుని రూ.50,000 వరకు ప్రోత్సాహకాలు అందుకుంటారు. రైతులకు దీపావళి స్వీటుగా లబ్ధి మొత్తాన్ని దీపావళికి ముందే వారి ఖాతాల్లో జమ చేయాలని ఆదేశాలు జారీచేసినట్లు సీఎం షిండే చెప్పారు.

# అంతర్జాతీయం



## INTERNATIONAL NEWS

### సౌదీ అరేబియాలో 170కిలోమీటర్ల

# మెగాసిటీ కోసం నిర్మాణం ప్రారంభం



సౌదీఅరేబియా: భవిష్యత్‌లో సౌదీలో ఒక మెగా సిటీ రెండు అకాశహర్మ్యాలతో ఎడారి, పర్వత ప్రాంతాల్లో విస్తరించి కనులవిందు చేయనుంది. సౌదీ అరేబియా 170 కిలోమీటర్ల పొడవున మెగా-సిటీ ప్రాజెక్ట్ ది లైన్ నియోమ్ వద్ద తాజాగా ప్రారంభ మైంది. దేశంలోని వాయువ్య టబుక్ ప్రావిన్స్‌లో ఈ నిర్మాణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 2017లో ఈ ప్రాజెక్టును తొలిసారి ప్రకటించగా... వాస్తుశిల్పులు, ఆర్థికవేత్తలు దాని సాధ్యాసాధ్యాలను ప్రశ్నించినప్పటికీ ఈ విషయంలో ముందుకే వెళ్లాలని సౌదీ ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్లయింగ్ టాక్సీలు, రోబోట్ మెయిడ్స్ వంటి అధునాతన సౌకర్యాలతో నూతన సిటీ నిర్మాణం కానుంది. నిర్మాణాలకు సంబంధించిన వీడియోను తాజాగా విడుదల చేశారు. డ్రోన్ ఫుటేజ్ భారీ సైట్‌లోని కొంత భాగాన్ని చిత్రీకరించింది. ఎడారి మధ్యలో అనేక ట్రక్కులు, యంత్రాలు పనిచేస్తున్నట్లు ఫుటేజ్ చూపిస్తోంది.

డ్రోన్ ఫుటేజీని చూడండి: అద్దంతో కప్పబడిన ఆకాశహర్మ్యాల సమాంతర నిర్మాణాలు 170 కిలోమీటర్ల (100 మైళ్ల కంటే ఎక్కువ) విస్తరించి ఉన్నాయి. వీటిని సమిష్టిగా ది లైన్ అని పేరుపెట్టారు. ది నేషనల్ వార్తా కథనం ప్రకారం సౌదీ క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ ది లైన్ డిజైన్‌లను ప్రకటించారు. పవన, సౌర, హైడ్రోజన్‌తోపాటు సహా పునరుత్పాదక శక్తితో నడిచే ప్రపంచంలోని తొలి నగరం ఇదే అవుతుంది. ది లైన్ నివాసితులు ప్రకృతితో సహజీవనం చేయడానికి రూపొందించిన కృత్రిమ మేధస్సు ద్వారా నిర్వహించే ఇంటర్‌కనెక్టడ్ సొసైటీల్లో నివసిస్తారు. భవిష్యత్తు అధునాతన సాంకేతికతో కూడిన నూతన జీవన విధానాన్ని రూపొందించడంతోపాటు, ఆరోగ్యకరమైన జీవనానికి నడక దారి, స్వచ్ఛమైన గాలి కలిగి ఉండేలా ప్రణాళికలు రూపొందించారు. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం సౌదీ వాస్తవ పాలకుడు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆలోచన అయిన నియోమ్ ను దాదాపు 500 మీటర్లు (1,640 అడుగులు) పొడవుతో క్షితిజ సమాంతరంగా విస్తరించి ఉన్న జంట ఆకాశహర్మ్యాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నియోమ్ వెబ్‌సైట్ ప్రకారం నగరం వెడల్పు 200 మీటర్లు మాత్రమే. కానీ 170 కిలోమీటర్ల పొడవు కలిగి సముద్ర మట్టానికి 500 మీటర్ల ఎత్తులో ఉంది.ఎ ప్రపంచంలోనే అతిపెద్ద భవనాల కోసం సౌదీ అరేబియా 500 బిలియన్ డాలర్లు వెచ్చించే విధంగా ప్రణాళిక రూపొందించింది. ఈ నవీన నగరంలో రోడ్లు, కార్లు, ఉద్గారాలు కలిగించే వాహనాలు ఉండవు. ఇది నూరుశాతం పునరుత్పాదక శక్తితో నడుస్తుంది. 95% భూమి సహజసిద్ధమైన ప్రకృతి కోసం రిజర్వ్ చేస్తారు. సాంప్రదాయ నగరాల మాదిరిగా కాకుండా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, రవాణా, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అధికారిక వెబ్‌సైట్ పేర్కొంది.

# శ్వేతసౌదంపై దాడికేసులో ట్రంప్ మాజీ సలహాదారుకు జైలుశిక్ష?

### నేడు తుది తీర్పు వెలువరించనున్న న్యాయస్థానం

వాషింగ్టన్: డోనాల్డ్ ట్రంప్ మాజీ సహాయకుడు స్టీవ్ బన్నన్ శుక్రవారం జైలు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. గత ఏడాది జనవరి 6న అధికార మార్పిడి సందర్భంగా శ్వేతసౌదంపై దాడికి సంబంధించి కాంగ్రెస్ విచారణలో సాక్ష్యం చెప్పడానికి నిరాకరించినందుకు న్యాయమూర్తి అతడికి శిక్షను ఖరారు చేసే అవకాశముంది. రిపబ్లికన్ మాజీ అధ్యక్షునికి దీర్ఘకాల రాజకీయ వ్యూహకర్త అయిన బన్నన్ సాక్ష్యం చెప్పడానికి ఉద్దేశించిన సబ్‌పోనాను ధిక్కరించినందుకు, కాంగ్రెస్‌ను ధిక్కరించినందుకు రెండు ఆరోపణలపై జూలైలో దోషిగా తేలింది. 68 ఏళ్ల బన్నన్ కు ఆరు నెలల జైలు శిక్ష విధించాలని న్యాయశాఖ సోమవారం కోర్టును కోరింది. గరిష్టంగా 12 నెలల కంటే తక్కువ శిక్షతోపాటు నిబంధనల ప్రకారం అతనికి $200,000 జరిమానా విధిం చే అవకాశముంది. ప్రస్తుతం స్ట్రీమింగ్ పొలిటికల్ కామెంటరీ వెబ్‌సైట్‌ను నడుపుతున్న బన్నన్ తన లాయర్ల సలహా మేరకు కాంగ్రెస్ సబ్‌పోనాను తిరస్కరించానని, తనకు ప్రొబేషన్ శిక్ష విధించాలని కోర్టును అభ్యర్థించారు. తీర్పుపై తన అప్పీలు ముందుకు సాగుతున్నప్పుడు శిక్ష అమలుపైనా కోర్టు స్టే విధించాలని కూడా ఆయన కోరారు.



జైలుశిక్ష అతని రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తుందని బన్నన్ కోర్టుకు విన్నవించాడు. గతఏడాది విజేతగా నిలచిన డెమొక్రాట్ అభ్యర్థి జో బైడెన్ తదుపరి అధ్యక్షుడిగా లాంఛన ఎన్నికను నిరోధించడానికి జనవరి 6న శ్వేతసౌదంపై దాడి చేయడానికి కరడుగట్టిన ట్రంప్ మద్దతుదారుల ప్రణాళిక గురించి బన్నన్‌కు ముందుగానే తెలిసునని ప్రత్యేక హౌస్ కమిటీ పేర్కొంది. నవంబర్ 2020 ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించిన బిడెన్‌ను అధ్యక్షుడవ్వ కుండా అడ్డుకోవాలని కాంగ్రెస్ లో వాదిస్తున్న సాక్ష్యాలను కూడా హౌస్ కమిటీ సమర్పించింది.

జనవరి 6న కాపిటల్‌ను ఆక్రమించిన అల్లరి మూకలు కేవలం ఒక భవనంపై మాత్రమే దాడి చేయలేదు, వారు ఈ దేశం యొక్క సార్వభౌమాధికారంపైన, చట్టబద్ధ పాలనపైన దాడి చేశారని న్యాయశాఖ తన అభియోగపత్రంలో కోర్టుకు తెలిపింది. సెలెక్ట్ కమిటీ సబ్‌పోనా ను ఉల్లంఘించడం ద్వారా, ప్రతివాది ఆ దాడిని తీవ్రతరం చేశాడని పేర్కొంది.

2016లో ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారం, విజయం వెనుక సూత్రధారులలో బన్నన్ ఒకరు. అతను ట్రంప్ ప్రధాన వ్యూహకర్తగా ట్రంప్ పదవీకాలంలో మొదటి ఏడు నెలలు వైట్ హౌస్‌లో పనిచేశాడు. ఇతర ఉన్నత సిబ్బందితో విభేదాల కారణంగా తర్వాత వైదొలగారు. 2020లో మెక్సికో సరిహద్దులో గోడను నిర్మించే పథకానికి దాతలు ఇచ్చిన మిలియన్ల డాలర్ల విరాళాలను వ్యక్తిగత ఉపయోగం కోసం తీసుకున్నందుకు బన్నన్‌పై ఇతరులతో కలిసి వైర్ ఫ్రాడ్, మనీ లాండరింగ్ అభియోగాలు మోపారు. ఈ పథకంలో ఇతరులు దోషులుగా గుర్తించబడినప్పటికీ జనవరి 2021లో పదవిని విడిచిపెట్టడానికి ముందు ట్రంప్ బన్నన్‌కు క్షమాభిక్ష జారీ చేశారు. ఇది అతనిపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చడానికి దారితీసింది.

# దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం

- టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు పంపిణీ చేయాలి : బొజ్జల సుధీర్‌రెడ్డి




శ్రీకాళహస్తి (చైతన్యరథం) అక్టోబర్ 20: వైసీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి మాత్రం శున్యమని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతోపాటు శ్రీకాళహస్తిలో కూడా ఈ మూడు సంవత్సరాల కాలంలో అభివృద్ధి కనిపించడం లేదన్నారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ దోచుకోవడమే పనిగా పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తిలో వైసీపీ శ్రేణుల పరిస్థితి మరీ దారుణంగా తయారయ్యిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు పంపిణీ కాక దుస్థితికి చేరుకుంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఆ ఇళ్లను కేటాంచిన లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి ఆలయం లో స్థానిక ఎమ్మెల్యే కనుసన్నలలోనే అన్ని అవినీతి పనులు జరుగుతున్నాయని తెలిపారు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నవంబరు 4వ తేదీన శ్రీకాళహస్తికి వస్తున్నట్లు చెప్పారు. నవంబరు 2వ తేదీ నుంచి రెండు రోజుల పాటు నెల్లూరులో జరిగే కార్యక్రమంలో పాల్గొని 4వ తేదీన వెంకటగిరి నియోజకవర్గంలో జరిగే సభలో పాల్గొంటారని చెప్పారు. అక్కడ ఇనుంచి ఇదే రోజు సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ సభకు హాజరమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానంకి పాదయాత్ర చేస్తుంటే వైసీపీ ఎంపీ వారిపై దాడులు చేయించడం దారుణం, మన రాష్ట్ర రాజధాని అమరావతి ఉండాలి అభివృద్ధి జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు పాల్గొన్నారు

# కామవరపుకోట మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు



చింతలపూడి (చైతన్యరథం) అక్టోబర్ 20: కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ పర్యవేక్షణలో కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారుసత్యనారాయణ ఆధ్వర్యంలో, వీరిశెట్టి గూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు నేక్కలపూడి మల్లికార్జునరావు నేతృత్వంలో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో తడికలపూడిలో తెలుగుయువత నాయకుడు బలుసు సాయి, మెరుగు సుందరరావు, రావికంపాడులో మన్యం దుర్గారావు, కామవరపుకోట పాతూరులో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఖాన్ వజీర్, ఘంటా గోపి తదితరులు గుంటుపల్లిలో బెతిన వెంకటరావు ఆధ్వర్యంలో మండలంలో టీడీపీ సభ్యత్వం నమోదు చేస్తున్నారని ప్రజలు ఉత్సాహంగా సభ్యత్వం తీసుకుంటున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అధోగతి పాలు చేసిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం అత్యవసరమని అందుకు అందరూ కృత నిశ్చయంతో పని చేయాలని టిడిపి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరి బాబ్జి, బొంతు రాజు, దాసి ఏసురత్నం, సూరం సుధీర్,పాకాలపాటి చలపతి, నిట్ట అంజి తదితరులు పాల్గొన్నారు.


TDP EMPOWERMENT CENTRE



అమెరికాలో హోటల్ మేనేజ్‌మెంట్ ఉద్యోగ అవకాశాలు

ఇప్పటికే నవంబర్‌లో అమెరికా వెళ్ళుటకు 25 మంది ఎంపిక

Salary : $35,000/Per Year

అర్హత Hotel Management - 2022 Passout

కనీస Internshipను పూర్తిచేసి ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి

అవసరమైన వారికి 7 రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ఉచిత శిక్షణ

CADRE WELFARE 2.0

ఆసక్తిగలవారు వారి బయోడేటాను +91 79950 14506, 89506 74837 లకు వాట్సప్ పంపండి

Helpline +91 86453 50888

Email Info@nritdp.Com

Website www.nritdp.Com

# కార్పొరేషన్లు నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం

● జిల్లాపరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 20: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లను నిర్వీర్యంచేసి ఆయా వర్గాల వారు తమ చేతివృత్తులు చేసుకోవడానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం లేకుండా చేసిందని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 9వ డివిజన్‌లోని పాత చర్మాస్ రోడ్డులో నిరుపేద రజక కుటుంబానికి చెందిన దాకమూరి వెంకటరమణకు స్వయం ఉపాధి చేసుకునే నిమిత్తం గద్దె రామమోహన్ అందజేసిన రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని గద్దె అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రకాల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి ఎటువంటి నిధులు, విధులు, అధికారాలు లేకుండా చేశారని గద్దె అనురాధ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందినవారికి ఎటువంటి ఆర్థిక సహకారం లేకుండా అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి పూర్తిగా నవరత్నాల పేరిట ఆయన ఇచ్చే పప్పుబెల్లాలపై ఆధారపడేలా జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. ప్రజలను వారి కాళ్లపై వారు నిలబెట్టడం లేదా కొత్త ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవడం లాంటివి వైకాపా ప్రభుత్వం చేయడంలేదన్నారు. దీంతో సమాజం మొత్తం త్వరలోనే నిర్వీర్యమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల వారు వారి కాళ్లపైవారు నిలబడేందుక గత తెలుగుదేశం ప్రభుత్వంలో బ్యాంకుల నుండి సబ్సిడీలతో కూడిన ఆర్థిక సహకారం అందించారని, ఆదరణ పథకం ద్వారా ఎంతో మందికి చంద్రబాబు టూల్ కిట్స్ అందజేశారని గద్దె అనురాధ గుర్తు చేశారు. పేదలకు ఉపాధి మార్గాలు ఏర్పాటు చేయాలని వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆయన వంతుగా అనేక మందికి ఉపాధి మార్గాలు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు యలమంచిలి దేవేంద్ర, కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ, అన్నాబత్తుల అరవింద్ కుమార్, చెన్నుపాటి ఉషారాణి, జె. లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, పేరేపి ఈశ్వర్, మెరకనపల్లి నాగేశ్వరరావు, చిట్టా నిర్మలా, కంచెర్ల శ్రీను, లక్షణ్ తదితరులు పాల్గొన్నారు

# పేర్లు, ఫోటోల పిచ్చిలో జగన్‌రెడ్డి

● కాలవ శ్రీనివాసులు మండిపాటు

రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 20: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి రంగులు, పేర్లు, ఫోటోల పిచ్చి పరాకాష్టకు చేరిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ, గురువారం ఉదయం ఆయన రాయదుర్గంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహం ముందు నిరసన దీక్ష చేపట్టారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. న్యాయస్థానాలు చీవాట్లు పెడుతున్నా, ప్రజలు అసహ్యించుకుంటున్నా ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులేయడం, సర్కారు సంస్థలకు పేర్లుమార్చడం, అధికారిక పత్రాల్లో తన ఫోటోలను ముద్రించుకోవడం జగన్ మానడం లేదని విమర్శించారు. దేశంలోనే తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఎన్టీఆర్ పేరుతో విశ్వవ్యాప్తమైన యూనివర్సిటీ పేరు మార్చడం ముమ్మాటికీ తుగ్లక్ చర్యేనన్నారు. 1986లో విద్య వైద్య వ్యాప్తికోసం ఎన్టీఆర్ ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని స్థాపించారన్నారు. ఆయన తదనంతరం ఎన్టీఆర్ స్థాపించిన యూనివర్సిటీకి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1998లో ఆయన పేరు పెట్టారన్నారు. అలాంటి మహనీయుడు ఎన్టీఆర్ పేరును జగన్‌రెడ్డి రాజకీయ కక్షతో తొలగించడం దుర్మార్గమన్నారు. లక్షలాది మంది నిష్ణాతులైన వైద్య నిపుణులను ప్రపంచానికి అందించిన ఘనత ఎన్టీఆర్ యూనివర్సిటీకి చెందుతుందన్నారు. జగన్ స్థాపించే మెడికల్ కాలేజీలకు వైస్సార్ పేరు పెట్టుకొంటే ఎవరికి అభ్యంతరం ఉండదని తెలిపారు.



పాతికేళ్లుగా ఎన్టీఆర్ పేరు మీద నడుస్తున్న యూనివర్సిటీకి ఎటువంటి సంబంధం లేని రాజశేఖర్ రెడ్డి పేరు ఎలా పెడుతావ్ అంటూ జగన్ రెడ్డిని నిలదీశారు. ప్రచార యావతో, పిచ్చి చేష్టలతో ఉన్మాదిగా జగన్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడన్నారు. స్వయంగా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేసిన హైదరాబాద్ నగరంలోని పార్కులకు కాంగ్రెస్ నాయకులు కాసు బ్రహ్మానందరెడ్డి, దామోదరం సంజీవయ్యల పేర్లు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అలాగే నీలం సంజీవ రెడ్డి విగ్రహాన్ని, మానవ వనరుల అభివృద్ధి సంస్థకు మర్రి చెన్నారెడ్డి పేరును పెట్టారన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు కడప జిల్లాకు, హార్టీకల్చర్ యూనివర్సిటీకి పెట్టిన వైఎస్సార్ పేరును తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగించిన విషయాన్ని మర్చిపోకూడదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరుగుతున్న తరుణంలో హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరును తొలగించడం హేయమైన చర్య అన్నారు. జగన్ రెడ్డి కక్ష సాధింపులకు స్వస్తి పలికి హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించకపోతే రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.

# గుంతలుగా మారిన అర్‌అండ్‌బి రోడ్లు



బొబ్బిలి (చైతన్యరథం) అక్టోబర్ 20: బొబ్బిలి మండలంలో గల గోపాలరాయుడుపేట గ్రామంలో పాడైపోయిన రోడ్‌ను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీ.ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబి నాయన) పరిశీలించారు. బొబ్బిలి మండలంలో గల గోపాలరాయుడుపేట గ్రామం వద్ద గల ఆర్.అండ్.బి రోడ్డుకు సంబంధించిన రహదారి పూర్తిగా పాడైపోయిలోతైన గుంతలు ఏర్పడి వాహనచోదకులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయదారులు కూడా ఎడ్లుబండ్లు నడపటానికి చాలా అవస్థలు పడుతున్నారు, సుమారుగా దిబ్బగుడ్డివలస గ్రామం నుండి గోపాలరాయుడుపేట గ్రామం మీదుగా వెళ్లే రోడ్ మరీ దారుణంగా పాడైపోయి,

● రహదారి దుస్థితిపై బేబి నాయన ఆగ్రహం

నారసింహునిపేట గ్రామం వరకు గల రోడ్ గుంతలు, గతకలతో ప్రమాధాలు జరుగుతున్నాయన్నారు. ఈమధ్య కురిసిన వర్షాలకు రోడ్ మొత్తం మరింత గుంతలు ఏర్పడి ప్రమాదంగా మారాయన్నారు. పేజ్-2లోని ఈ రహదారి నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చాయని, కానీ ఇప్పటి వరకు టెండర్లు ఎందుకు పిలవలేదన్నారు. పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మత్తు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ బూత్ కమిటీ కో-ఆర్డీనేటర్ అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలపార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యన్నారాయణ, బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్ బాబు, కొత్తపెంట మాజీ సర్పంచ్ బేతనపల్లి శ్రీరామ మూర్తి, చింతాడ గ్రామ సీనియర్ నాయకులు కర్రి అప్పలనాయుడు, నరసింహునిపేట సర్పంచ్ శ్రీమతి రెడ్డి హిమబిందు, ఆమె భర్త రెడ్డి, మోహన్, దిబ్బగుడ్డివలస ఎమ్‌పీటీసీ వెన్నెల నాగరాజు, సీహెచ్ బొడ్డవలస ఎమ్‌పీటీసీ కునుకు, శివ, సీనియర్ నాయకులు గండి ఆదినారాయణ, తమ్మిరెడ్డి సత్యంనాయుడు, కునుకు కృష్ణమూర్తి, నగిరెడ్డి రామారావురెడ్డి, సంజీవి, చింతల భాస్కరరావు, కునుకు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో అధికారులు విఫలం

- నూజివీడులో ముద్దరబోయిన పర్యటన



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 20: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా గురువారం నూజివీడు పట్టణం 15వ వార్డులో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించి ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ పూడికలు తీయక వర్షం కారణంగా నీళ్లు ప్రతి ఇంటిలో నిలువ ఉండడం వలన జ్వరాలు, అనేక వ్యాధులు వస్తున్నాయని ప్రజలు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు దగ్గర వాపోయారు. వెంటనే ముద్దరబోయిన మున్సిపల్ కమిషనర్‌కి ఫోన్ చేసి డ్రైనేజీ పూడికలు మరియు ఇళ్లల్లో నిలువ ఉన్న నీరు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిసేట్టి చంద్రశేకర్ వీర కుమార్, పెంద్ర దుర్గారావు, కౌన్సిలర్స్ దాసరి స్వామి, గోల్లు దుర్గాదేవి, మాజీ కౌన్సిలర్లు పాదం సత్యనారాయణ, కందపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, వజీర్, రాయి రంగారావు, గోళ్ళ చింతలు, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల నాని, తట్టుకోళ్ళ శివ నాగరాజు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాని, సయ్యద్ షబ్బీర్, గాజుల రాజేష్, షేక్ మునాఫ్, కండోజి, కత్తే రాంబాబు, ఆలూరి నాగేశ్వరావు, కాటూరి దుర్గ ప్రసాద్, పందేటి వెంకటేశ్వరరావు, సిరెడ్డి సత్యనారాయణ, షేక్ జిలాని, తురక మాణిక్యాలరావు, తల్లి బోయిన కృష్ణ, వెంకటేష్, నల్లిబోయిన కోటేశ్వరరావు, లాగు కుమార్ బాబు, తుమ్మలపల్లి అశోక్, మారద దుర్గారావు, ప్రవీణ్ కుమార్, కొలుసు శివ, కల్వకొల్లు కృష్ణ, తేనేటి కిరణ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

- అనకాపల్లిలో టీడీపీ నేతలు, శ్రేణుల ఆందోళన



అనకాపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 20: అనకాపల్లి జిల్లా.. సబ్బవరం మండలంలో రహదారి మరమ్మతులు చేయించాలంటూ తెలుగుదేశం మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సబ్బవరం మండలం తెలుగుదేశం కార్యకర్తలు, సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు పాదయాత్ర చేపట్టారు. దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేయించి ప్రజలు ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు గండి రవికుమార్, బర్నికని బాబురావు, గండి దేవుడు బాబు, మిడతన మహాలక్ష్మి నాయుడు, కోరాడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సీరం అప్పలరాజు, గవర సత్తిబాబు, పల్లా తాతరావు, ఈపు అప్పలరాజు, మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ల ఆధ్వర్యంలో..

# మహా పాదయాత్రకు మద్దతుగా భారీ ర్యాలీ



మండపేట (చైతన్యరథం) అక్టోబర్ 20: ఆంధ్రుల ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలని కోరుతూ చేపట్టిన మహా పాదయాత్ర భారీ పోలీసు బందోబస్తు నడుమ సాగుతోంది. గత 39 రోజులుగా అమరావతి నుండి ప్రారంభమైన రైతులు చేస్తున్న మహా పాదయాత్ర బుధవారం రాత్రి కేశవరం గ్రామం చేరుకుంది. కేశవరం నుండి ప్రారంభమైన మహా పాదయాత్రలో పాల్గొన్న రైతులకు అపూర్వ స్వాగతం లభించింది. వైసీపీ మినహా అన్ని రాజకీయ పక్షాలు తమ మద్దతు తెలియజేసాయి. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మండపేట నియోజక వర్గం నలుమూలల నుండీ రైతులు టీడీపీ శ్రేణులు వేలాదిగా తరలి వచ్చి అమరావతి రైతుల అడుగుల్లో అడుగులు వేశారు. కేశవరం నుండి బయలు దేరిన ఈ మహా పాదయాత్ర జడ్ మేడపాడు వంతెన మీదుగా అనపర్తి వైపు వెళ్ళింది. పాదయాత్రలో వెంకటేశ్వర స్వామి వారి చైతన్య రథం కోలాట నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తీన్ మార్ డప్పులు, గారిడీ నృత్యాల మధ్య మహా పాదయాత్ర మారుమ్రోగింది. అమరావతికి మద్దతుగా రైతులు చేసిన నినాదాలు మిన్నంటాయి. పాదయాత్రలో గంగిరెద్దుల ప్రదర్శన నియోజక వర్గం రైతులు వేసుకొచ్చిన ట్రాక్టర్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వికేంద్రీకరణ జరగాలని సీఎం జగన్ పట్టిన మొండిపట్టు, నియంతృత్వ పోకడలు వీడాలంటూ అమరావతీ రైతులు దుయ్యబడుతూ పాదయాత్ర ముందుకు సాగించారు. మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కేఎస్ జవహర్, బీజేపీ నాయకుడు కోన సత్యనారాయణలు రైతులకు మద్దతుగా నిలిచారు. రామచంద్రపురం డీఎస్పీ బాలచంద్రారెడ్డి నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మేడపాడు వంతెన వద్ద కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు కలుగకుండా పోలీసులు పహారా కాశారు. దీంతో ఎటువంటి ఆటంకాలు కలుగక పోవడంతో అమరావతి రైతులు ఆనందంతో ముందుకు సాగారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన, సీపీఐ సీపీఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : పరిటాల సునీత



శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 20: అధిక వర్షాల వల్ల పాడైపోయిన టమోటా పంటలను రైతులు, తెదేపా నాయకులతో కలసి మాజీమంత్రి పరిటాల సునీత పరిశీలించారు. గురువారం ఆమె పలు ప్రాంతాల్లో పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో పర్యటించిన ఆమె రైతులనుద్దేశించి మాట్లాడారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేయగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమోటా మొత్తం నీటిలో కుళ్ళిపోయి, మచ్చలు వచ్చి పంటలు మొత్తం పాడైపోయాయని, ముఖ్యంగా ఈ పంచాయతీలోనే కాకుండా నియోజకవర్గ మరియు జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో రైతులు వేసిన ప్రతి పంట నష్టపోవడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సునీత డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి వస్తే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి ఇంత వరకు ఆ పని ఎందుకు చేపట్టలేదన్నారు. గత 15 రోజుల నుంచి భారీ వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.

# దొడ్డు బియ్యం ఇచ్చి సన్నబియ్యం అని మాయమాటలు చెబుతున్న జగన్‌రెడ్డి : దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 20: ఆత్మీయ సమావేశాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విజయవాడ నగర శివారు జక్కంపూడి కాలనీలోని 70, 75, 91 నుండి 96 బ్లాకులలో నివాసముంటున్న వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు, మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో త్రాగే, వాడుకునే నీళ్లు ఎరుపురంగులో వస్తున్నాయని వాటి వాడకం వలన దురదలు, చిన్న పిల్లలకు దద్దుర్లు వస్తున్నాయని, వర్షాలు వస్తే డ్రైనేజీ సమస్యతో సతమతమౌతున్నట్లు దీనికి తోడు పందులు, కుక్కల కాలనీలో స్వైరవిహారం చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. పైగా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... అరాచక శక్తులు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ను అధికారులు అదుపు చేయకపోవడం బాధాకరమన్నారు. జగన్‌రెడ్డి మీరు ఇచ్చే బియ్యంతో వండిన అన్నం చూడండి, తాడేపల్లి పంపించమంటే పంపిస్తాను మీరు ఇచ్చే సన్నబియ్యం ఎంత చక్కగా ఉందో చూడండి, దొడ్డు బియ్యం ఇచ్చి సన్నబియ్యం అని మాయమాటలు చెప్తున్నారని మండిపడ్డారు. బియ్యం నిండా పురుగులు, వేరుకుని వండుకుంటున్నారు, రైతులు పండించిన బియ్యం ఏమైపోతున్నాయి? కొన్ని చోట్ల బియ్యం దోపిడీ చేసి కాకినాడలో అమ్ముకుంటున్నారు. సుద్ద ముద్ద బియ్యం, దొడ్డు బియ్యం ఇస్తున్నారు పంచదార, కందిపప్పు ఇవ్వడం లేదు. సంక్రాంతి, క్రిస్మస్ కానుక పోయింది, రంజాన్ తోఫా పోయింది, చంద్రన్న భీమా ఏమైంది? పెళ్లి కానుక లక్ష అన్నాడు, అప్పుడు అందరికీ అన్నాడు ఇప్పుడు కండిషన్ పది పాస్ అని..! అమ్మ ఒడి ఎంతమంది ఉంటే అంత మందికి అన్నాడు, ఇప్పుడు ఒక్కరికీ మాత్రమే, 15 వేలు వెయ్యడం లేదు 15 వేలు 14 వేలు అయ్యింది, 14 వేలు 13 వేలు అయ్యింది నొక్కుతున్నాను అంటున్నాడు ఎవరికి నొక్కుతున్నావ్ ? ఏం నొక్కుతున్నావు ? ఎవరికి పడుతున్నాయి? అన్ని ధరలు పెరిగాయి గ్యాస్ బండ, నూనె.. ఇలా ప్రతి నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయి. పేదలు అనేక ఇబ్బందులు పడుతుంటే అధికారులు సైతం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

# ఆర్.రాజగోపాల్‌రెడ్డి విగ్రహా ఆవిష్కరణ



రాయచోటి (చైతన్యరథం) అక్టోబర్ 20: రాయచోటి అభివృద్ధికి ఆర్. రాజగోపాల్‌రెడ్డి విశేషమైన కృషి చేశారని మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం రాయచోటిలోని గాలివీడు మండలంలో ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల నందు మాజీ మంత్రి రెడ్డెవ్వగారి రాజగోపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి ప్రాంతంలోని ప్రాజెక్టులకు అర్ అర్ రాజగోపాల్‌రెడ్డి పేరుపెట్టాలన్నారు. వెలిగల్లు, కుషా వతి, కాలేటు వాగు, బగ్గవంకలకు ఏదో ఒక ప్రాజెక్టుకు మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి పేరును ప్రస్తుత ప్రభుత్వం పెట్టాలన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్. రమేశ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల్ని కొనసాగిస్తామన్నారు. పోలిట్ బ్యూరో సభ్యుడు అర్.శ్రీనివాసులు రెడ్డి మాజీ మంత్రి అర్ రాజగోపాల్ రెడ్డి రాయలసీమకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజగోపాల్‌రెడ్డి సతీమణి హేమలతమ్మ, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎన్.అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, మాజీ టీటీడీ బోర్డ్ మెంబర్ సుగావాసి ప్రసాద్ బాబు, హరిప్రసాద్, జగన్మోహన్ రాజు, మాజీ ఆర్టీసి చేర్మెన్లు ఎద్దుల సుబ్బారాయుడు, రెడ్డెం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలి

● పాశిం సునీల్‌కుమార్ పిలుపు



గూడూరు (చైతన్యరథం) అక్టోబర్ 20: రాబోయే రోజుల్లో జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాశిం సునీల్‌కుమార్ సూచించారు. గూడూరు పట్టణ పరిధిలోని క్లస్టర్, ఇన్‌ఛార్జ్‌లు పులిమి శ్రీనివాసరావు, నిమ్మకాయల నరసింహుల ఆధ్వర్యంలో యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్‌లతో పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సునీల్‌కుమార్ మాట్లాడుతూ... పట్టణ పరిధిలో ఉన్న పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి మన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు మనమందరం కష్టపడాలని కోరారు. పట్టణ స్థాయిలో పూర్తి కాని అనుబంధం కమిటీలను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను చాలా మందకోడిగా జరుగుతుందని అందరూ బాధ్యతగా తీసుకుని అధిక సంఖ్యలో సభ్యులను చేర్చాలని ఆదేశించారు. బాదుడే బాదుడు కార్యక్రమాలు జరగని వార్డులలో కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని శ్రేణులకు పాశిం సునీల్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,సీనియర్ నాయకులు పచ్చవ నరసింహుల నాయుడు,కొండా రామచంద్ర రెడ్డి,మాజీ కౌన్సిలర్ వాటంబేటీ శివకుమార్,కస్తూరి గురవయ్య,పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్,యూనిట్ ఇన్‌చార్జ్‌లు కుంచం మల్లికార్జున్, సద్దాం, శివప్రసాద్ గౌడ్, కాకాని తిరుపాలు, పిల్లెల శ్రీనివాసులు,బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేసిన జగన్‌రెడ్డి

● నల్లమిల్లి ఆధ్వర్యంలో అమరావతి రైతులకు సంఘీభావం



అనపర్తి (చైతన్యరథం) అక్టోబర్ 20: ఏపీలో అమరావతిని ఏకైక రాజధానిగా ఉంచాలని కోరుతూ రైతులు సాగిస్తున్న మహాపాదయాత్ర విజయవంతంగా సాగుతోంది. గురువారం తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తిలో చేపట్టిన పాదయాత్రకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. విశాఖ పరిపాలన రాజధానిగా చెబుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఎదురు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మూడు రాజధానులు పేరుతో ప్రాంతాల మధ్య విచ్ఛిన్న చేస్తుందన్నారు. విభజనహామీలపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో భూ బ్యాంకులు పేరుతో పేదల భూములను కార్పోరేట్లకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తుందని పేదల చేతులలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, భూస్వాములు ఆక్రమించుకున్న అసైన్డ్ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎచ్చెర్లలో ఉత్తరాంధ్ర అభ్యర్థి పరిచయ కార్యక్రమం

ఎచ్చెర్ల (చైతన్యరథం) అక్టోబర్ 20: ఎచ్చెర్ల నియోజకవర్గంలో గురువారం ఆర్‌టీఎస్ వాట్సాప్ గ్రూప్ ట్రెనింగ్ కార్యక్రమం మరియు ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్ని కుమారి లక్ష్మీ పరిచయ కార్యక్రమం పోలిట్‌బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిమిడి కళా వెంకట్రావు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది. ఆర్‌టీఎస్ వాట్సాప్ గ్రూప్ యొక్క ప్రాధాన్యతను గురించి పార్లమెంట్ ఐ టీడీపీ అధ్యక్షురాలు విమలారాణి, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు వేమలి చైతన్య కుమార్ నాయకులకు వివరించడం జరిగింది.

# రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం

● వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పామర్రు (చైతన్యరథం) అక్టోబర్ 20: పామర్రు మండలం చాట్లవానీపురంలో జరిగిన జరిగిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. జగన్‌రెడ్డి అరాచకపాలకు వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, దోచుకోవడమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, ఈడే నాని, గంటయ్య, గణేష్, శేఖర్, దాలివర్తి ప్రసాద్, రామాంజనేయులు, తెలుగుయువత నాయకులు, గ్రామ పార్టీ నాయకులు ముళ్ళపూడి జైరాజు, రామారావు, చాట్ల రమేష్, అర్జున్ స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకా హంతకులతో కుమ్మక్కైన జగన్‌రెడ్డి రాజీనామా చేయాలి

● బుద్ధ నాగజగదీశ్వరావు డిమాండ్



విశాఖ (చైతన్యరథం) అక్టోబర్ 20: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోని సాక్షులకు సిబిఐ అధికారులకు ఏపీలో ఎదురవుతున్న బెదిరింపులు దృష్ట్యా నిష్పక్షక విచారణ, దర్యాప్తు జరుగుతుందని భావించడం లేదు కాబట్టే కేసును వేరే రాష్ట్రాలకు మార్చాలనుకుంటున్నామని సుప్రీంకోర్టు భావిస్తుందంటే రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఎన్నికలకు ముందు వివేకానందరెడ్డి హత్య జరిగితే సాక్షి పేపర్లో నారాసుర రక్త చరిత్ర అని పెద్ద ఎడ్డింగులు పెట్టి తెలుగుదేశం పార్టీపై ఆ హత్యను నెట్టే ప్రయత్నం చేశారని, కానీ ఇప్పుడేమి చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆటవిక, రాక్షస పాలన, రాజ్యమేలుతుందని వివేకానంద రెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవడం కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సి.బి.ఐకి సహకరించకపోవడం ముద్దాయిలకు ఏపీ పోలీసు వ్యవస్థ అండగా నిలవడం సిబిఐ విచారణ కోరకు కోర్టులో వేసిన పిటిషన్‌ను జగన్ రెడ్డి వెనక్కి తీసుకోవడం వంటి ఘటనలన్నీ కేసులో జగన్‌రెడ్డి ప్రమేయాలను ఎత్తు చూపుతున్నాయని నాగ జగదీష్ అన్నారు. హత్య కేసు విచారణ ఏపీలో కొనసాగితే కేసు కొలిక్కి రాదని, హత్య సూత్రధారులు బయటపడరని న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే ముఖ్యమంత్రి స్థానంలో జగన్ రెడ్డి కూర్చోవడానికి అర్హత ఉందా అని నాగ జగదీష్ ప్రశ్నించారు.

# గాయపడిన కార్యకర్తను పరామర్శించిన కోడెల శివరాం



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 20: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించి, రైతన్నలకు బాసటగా నిలిచేందుకు అధినేత చంద్రబాబునాయుడు చేపట్టిన యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన నరసరావుపేట మండలం ఎడ్వర్డ్‌పేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సాదం బాలరామకృష్ణ ప్రమాదవశాత్తు కాలు జారి బైక్ నుంచి గాయపడ్డారు. దీంతో అతన్ని విజయవాడలో ప్రజా వైద్యశాలకు తరలించారు. ప్రమాద ఘటనను గురించి తెలుసుకున్న టీడీపీ యువనేత కోడెల శివరాం బాధితుడ్ని ఆసుపత్రిలో పరామర్శించారు. క్షతగాత్రుని కుటుంబానికి భరోసానిస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తగు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కూడా స్పందించి బాధితుని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారనే విషయాన్ని క్షతగాత్రునీ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో దిగ్విజయంగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

● శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో కొనసాగిన 94వ రోజు అన్నదానం



జగ్గయ్యపేట (చైతన్యరథం) అక్టోబర్ 20: పేదవాడికి కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమని, ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్ని అన్నా క్యాంటీన్లు తొలగించినా తాము మాత్రం గత 94 రోజుల నుంచి జగ్గయ్యపేటలో శ్రీరామ్ తాతయ్య, దాతల సహకారంతో పేదలకు అన్నదానం చేస్తున్నామని టీడీపీ శ్రేణులు వ్యాఖ్యానించారు. గురువారం కొఠారు సత్యనారాయణ ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు, శ్రీరాం చిన్నబాబు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్ కుటుంబ సభ్యులు కొఠారు నిఖిల్, మతుకుమల్లి వంశీకృష్ణ ఆధ్వర్యంలో పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, కన్నెబోయిన రామలక్ష్మి, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గట్టిడి దుర్గాప్రసాద్, గడ్డం హుస్సేన్, కానూరి కిషోర్, గింజుపల్లి రమేష్, కళ్యాణం మురళి, గద్దె రాజ్యలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, కర్ల జోజి, మన్నే నారాయణ, వెల్ది శ్రీనివాసరావు, కేళి నాగేశ్వరరావు, ముత్తినేని అశోక్, గెల్లా వైకుంఠేశ్వరరావు, చెన్న బాలకృష్ణ, నాయిని రజిని, ముండ్లపాటి శరత్, షేక్ నభి, పల్లెబోయిన నాగరాజు, కొప్రకూటి సైదులు, గింజువల్లి వెంకటేశ్వరరావు (బుల్లి), చెరుకూరి నాగరాజు, షేక్ ఇంతియాజ్, మద్దుకూరి రాంబాబు, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, సర్వేపల్లి శ్రీను గంజి కొండ తదితరులు పాల్గొన్నారు.

# బాబాయ్ హంతకులతో కుమ్మక్కైన సీఎం వెంటనే రాజీనామా చేయాలి :వర్మ



పిఠాపురం (చైతన్యరథం) అక్టోబర్ 20: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు ఎస్.వీ.ఎస్.ఎన్ వర్మ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఆటవిక, రాక్షస పరిపాలన రాజ్యమేలుతుందని, వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంత వరకు నిందుతులను పట్టుకోలేకపోవడం, కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబీఐకి సహకరించకపోవడం, ముద్దయిలకు ఏపీ పోలీస్ వ్యవస్థ అండగా నిలవడం, సిబీఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను జగన్ రెడ్డి వెనక్కు తీసుకోవడం వంటి ఘటనలన్ని కేసులో జగన్ రెడ్డి ప్రమేయాలను ఎత్తి చూపుతున్నాయి. వివేక హత్య కేసు విచారణను ఈ రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనీ సిబీఐ కోరిందంటే ఎంతగా ముఖ్యమంత్రి దెబ్బకు బయపడి ఉంటుందో చెపాల్సిన అవసరం లేదు. వివేక హత్య కేసు నత్తనడకన నడవడానికి ముమ్మాటికి ముఖ్యమంత్రే కారణం. ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా జగన్‌రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సకుమళ్ళ గంగాధర్, మల్లిరెడ్డి వెంకటరమణ, పాటి సూర్యచక్రం, పాటి కామేశ్వరావు, బుర్రా వెంకన్న, బుర్రా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఆదోనిలో సమీక్షా సమావేశం



ఆదోని (చైతన్యరథం) అక్టోబర్ 20: రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేనులకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాయుడు సూచించారు. గురువారం పట్టణంలో నిర్వహించిన ఆర్.టీ.ఎస్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం మీనాక్షి నాయుడు మాట్లాడుతూ... జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశనమైందని, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు ఇలా అన్నివిధాలుగా ప్రజలపై భారాలు మోపి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సంక్షేమం పేరు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# బాబాయి హంతకులతో సీఎం కుమ్మక్కు

## బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 20: వివేకానందరెడ్డి హత్య జగన్‌రెడ్డి కుటుంబ పాత్ర వల్లే జరిగిందనే విషయం బట్టబయులైందని టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు వ్యాఖ్యానించారు. గురువారం ఉంగుటూరు మండలం మధిరపాడు మరియు చికినాల, బొకినాల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ చైతన్య కార్యక్రమం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ వివేకానందరెడ్డిని ఎంపీ అవినాష్ రెడ్డి తన అనుచరులైన శివశంకర్‌రెడ్డి ద్వారా చంపినట్లు అనుమానాలు ఉన్నాయని సిబిఐ చార్జిషీట్లో స్వయంగా పేర్కొనడంతో తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. నేరస్తులతో కుమ్మక్క అయినందున సీఎం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఆటవిక రాక్షస పరిపాలన రాజ్యమేలుతోందని, సీబీఐ అధికారులు స్థానిక పోలీస్‌కు భయపడి వేరే రాష్ట్రానికి పోతామని చెప్పడం తీవ్రమైన విషయం కాదా అని ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సి.బి.ఐ నేరుగా ముఖ్యమంత్రినే విచారించాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొడాలి మధుసూదన్రావు, సొరగుడి కరుణాకర్‌రావు, నాదెండ్ల వెంకటేశ్వరరావు, ప్రొద్దుటూరు గంజా, తాడంకి అఖిల్, కొడాలి పాపారావు, తుమ్మల లతా సాగర్, కలపాల విశ్వనాథ్, కొడాలి రాజేష్, నల్లమోతు ప్రమీల రాణి, కొడాలి శోభారాణి, బొమ్మదేవర సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ పరిశీలన కార్యక్రమం పక్కాగా చేపట్టాలి

తిరువూరు (చైతన్యరథం) అక్టోబర్ 20: గ్రామాల్లో ఓటర్ పరిశీలన కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలోని గానుగపాడు గ్రామంలో, గ్రామ నాయకులతో కలిసి ఓటర్ వెరిఫికేషన్, మార్పులు, చేర్పులు గురించి చర్చించారు. ఈ సందర్భంగా సెక్షన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెదురు వెంకట నర్సిరెడ్డి, కారుమంచి సుబ్బారావు, గుడుపూడి నరేంద్ర, వెమిరెడ్డి వెంకటరెడ్డి, చాట్ల దానయ్య, షేక్ హుస్సేన్ , కాలసాని జాన్ బాబు, షేక్ జాన్ బాబు, కొత్తపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్ వెమిరెడ్డి వెంకటరెడ్డి, సెట్టిపల్లి హనిమిరెడ్డి, కోట రాజశేఖర్, కోట జమలయ్య, కొత్తపల్లి వెంకటరత్నం, కొత్తపల్లి సత్యం, కొంగల దాసు, ఫీలిప్పు పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయండి

● విశాఖలో శ్రేణులకు నేతల పిలుపు



విశాఖపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 20: విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అనుబంధ సంఘాలతో ఉత్తరాంధ్ర జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సంబంధించిన ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, విశాఖపట్నం పార్లమెంటు తెలుగుదేశం అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సాధికార కమిటీ సభ్యుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ పరిధిలో 1,50,000 ఓట్లను నమోదు చేయించాలని, వివిధ సంఘాలను, సంస్థలను కలిసి వారికి అప్లికేషన్లు అందించి వీలైనంత ఎక్కువ మంది ఓటరు నమోదు అయ్యేలా సత్వర చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశించేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ ఉపయోగించుకొని ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన గాదు చిన్ని కుమారి లక్ష్మీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లను వీలైనంత మంది ఎక్కువగా నమోదు చేయించాలని ప్రతి ఒక్క అనుబంధ విభాగానికి టార్గెట్లు విధించి దిశా నిర్దేశం చేశారు. అభ్యర్థి ఏ కులము ఏ మతము అని కాకుండా అభ్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అందరూ భావించి భారీ మెజార్టీతో మన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి నజీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి పార్టీ అభ్యర్థిని గెలిపించి మన అధినేతకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. ప్రణవ్ గోపాల్, మాడుగుల నియోజవర్గం నాయకులు పైలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై నమ్మకం లేకే వివేక హత్య కేసు పక్క రాష్ట్రానికి

● నిమ్మకాయల చినరాజప్ప



కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 20: తన తన తండ్రి హత్య జరిగి సుమారు మూడున్నర సంవత్సరాల కాలం కావస్తున్నా దర్యాప్తులో ఎటువంటి పురోగతి సాధించలేదని హత్యకు గురైన వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత ఈ కేసును వేరే రాష్ట్రానికి అప్పగించాలని సుప్రీంకోర్టు కోరడం చాలా మంచి పరిణామని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఈ రాష్ట్రంలో నిందితులను పట్టుకోవడంలో తన అన్న సీఎం జగన్ పాలనలో న్యాయం జరగడం అసాధ్యమని ఈ సంఘటనతో ఆమెకు రుజువైందన్నారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడిపి కార్యాలయంలో రాజప్ప విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ హత్య కేసులో జగన్ బంధువు అవినాష్‌రెడ్డి పాత్ర ఉందని అందుకే ఈ కేసును సిబిఐ ద్వారా జగన్ ముందుకెళ్లనీయడం లేదని సునీత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిందన్నారు. ఆ పిటిషన్లో ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసేందుకు వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరిందన్నారు. దీంతో ఈ కేసు పక్క రాష్ట్రానికి అప్పగించినట్లు సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమన్నారు. అమరావతి రైతులు అరెస్టులకు పాదయాత్ర చేస్తున్నారని తూర్పుగోదావరికి ప్రవేశించగానే వారికి ఘన స్వాగతం లభిస్తుందన్నారు. దీనివల్ల అధికార వైకాపా ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేసి యాత్రకు అడ్డంగులు కల్పించాలని చూస్తున్నట్లు రాజప్ప పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, నాయకులు పిల్లి అనంతలక్ష్మి,పిల్లి సత్తిబాబు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా,దాసు మామిడాల వెంకటేష్, సీతయ్యదొర, దేవు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




వివేకా హత్య కేసు విచారణ

# వేరే రాష్ట్రానికి బదిలీ!

• ఢిల్లీ, తెలంగాణలలో ఒక రాష్ట్రాన్ని ఎంచుకోవాలని నిందితుల న్యాయవాదికి సుప్రీం సూచన
• కర్ణాటక మేలన్న సీబీఐ • తెలంగాణ అయినా ఫర్వాలేదన్న సునీతారెడ్డి న్యాయవాది
• దర్యాప్తులో జాప్యంపై సీబీఐ మీద జస్టిస్ ఎంఆర్ షా ఆగ్రహం
• విచారణ నిష్పాక్షికంగా జరుగుతున్నట్లు అనిపించట్లేదని వ్యాఖ్య

## దర్యాప్తు అధికారిని అడ్డుకున్నారు

వైఎస్ అవినాశ్‌రెడ్డి గురించి సుప్రీంకోర్టుకు వివరించిన సీబీఐ

# సుప్రీంకోర్టు సాక్షిగా మీ గుట్టు రట్టు

## జగన్ రెడ్డీ! ఇకనైనా రాజీనామా బాట పట్టు

- ఏపీలో వివేకా హత్య కేసు విచారణ నిష్పాక్షికంగా జరగదన్న సుప్రీం
- సొంత బాబాయ్ విషయంలో ఇంత కిరాతకమా జగన్ రెడ్డీ?
- మీకు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత ఉందా?



# జగన్ రెడ్డి తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాలి!